కర్నూలు | నంద్యాల
వార్త
19 జూలై 2025 శనివారం పేజీలు 4

## చెంచుగూడెంలలో సమస్యలు లేకుండా చూడాలి-కలెక్టర్

- నెమలికుండ తండాను దత్తత తీసుకున్న కలెక్టర్

వెలుగోడు, జూలై18, ప్రభాతవార్త :



చెంచుగూడాలలో సమస్యలు లేకుండా చూడాలని మండల అధికారులకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అదేశించారు. . శుక్రవారం పీ-4 సర్వే కార్యక్రమంలో భాగంగా బండిఅత్మకూరు మండలంలోని నెమలికుంట తండాను సందర్శించారు. ఈ సందర్భంగా తండాలోని నివసిస్తున్న చెంచులతో ముఖాముకి నిర్వహించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు సూచించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 సర్వే ఉద్దేశ్యం గురించి వివరించారు. పేదరికంపై యుద్దం చేసి అ కుటుంబాలని అర్థికబలోపేతం చేయడానికి ఈ సర్వే చేపట్టడం జరిగిందన్నారు. సంపన్నుడు పేదరివారిని దత్తత తీసుకొని వారి అర్థికస్థితిని మెరుగుపరచడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా నెమళ్ళకుంట తండాలోని నివాసం ఉంటున్న 60 కుటుంబాల చెంచులను దత్తత తీసుకున్నట్లు కలెక్టరు తెలిపారు. వర్షకాలం కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అరోగ్యంపై శ్రద్ద వహించి ఏ చిన్న అరోగ్య సమస్య ఉన్న వెంటనే సమీపం అరోగ్యకేంద్రంలో సంప్రదించి వైద్యుల సలహా సూచనలను పాటించాలన్నారు. అనంతరం రెడ్‌క్రాస్ సొసైటి అధ్వర్యంలో చెంచు కుటుంబాలకు గృహోపకరణాల వస్తువులు, దోమతెరలు, దుప్పట్లు, తార్పలీన్లు తదితర వాటిని కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శోభారాణి,ఐటీడీఐ పీఓ వెంకటప్రసాద్, కేసీకెనాల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బర్నూరు రామలింగారెడి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి, తహసీల్దారు పద్మావతి, ఎంపీడీఓ రామకృష్ణవేణి, ఉపసర్పంచ్ లింగారెడ్డి, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుకపై కేసులు పెట్టండి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా
: జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం



కర్నూలు, జూలై 18, ప్రభాతవార్త :

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇసుక రవాణాను పటిష్టంగా పర్యవేక్షణ చేయాలని రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. హంద్రీ, తుంగభద్ర ఇసుక రీచ్ ల వద్ద అక్రమ ఇసుక రవాణా కు సంబంధించి పత్రిక లలో ప్రతికూల వార్తలు వస్తున్నాయని, రెవెన్యూ, పోలీస్ అధికారులు తనిఖీ చేస్తున్నారా, లేదా అని కలెక్టర్ రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆరా తీశారు. అక్రమ ఇసుక రవాణా పై వస్తున్న వార్తలపై వెంటనే స్పందించి పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు వెళ్లి తనిఖీ చేసి కేసులు పెట్టి వాహనాలను సీజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అక్రమంగా ఇసుక తరలిస్తున్నప్పటికీ విఆర్ఓ లు సమాచారం ఇవ్వకుండా ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.. ఇప్పటి వరకు అక్రమ ఇసుక రవాణా కు సంబంధించి తీసుకున్న చర్యలపై నివేదికలు పంపాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు టౌన్ డి.ఎస్.పి బాబు ప్రసాద్, ఆర్టీవో భరత్, మైనింగ్ అధికారి రవి చంద్, భూగర్భ జలాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు..

# పోలీసు స్టేషన్‌లలో.. మానవ హక్కుల ఉల్లంఘనలు..!

- అధికార పార్టీకి కొమ్ము కాస్తున్న పోలీసు వ్యవస్థ
- నిందితుల పై బెల్టు తీస్తున్నారు..?
- సామాన్యులను చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు బాధితుల ఫిర్యాదులు
- పోలీసుల వ్యవహార తీరుపై విమర్శలు వెల్లువ
- ఎక్కువ అణగారిన వర్గాలపైనే..!
- సిసి కెమెరాల ముందే చితకబాదుతున్నారా..?
- మానవ హక్కుల సంఘాల జాడేది..?



**క్రిమినల్ చట్టాలు, సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా పోలీసులు నిందితులను చిత్ర హింసలకు గురిచేస్తున్న ఘటనలు రాష్ట్రంలో పెరుగుతూ వస్తున్నాయి. కర్నూలు జిల్లా పెద్దకడుబూరు మండలం బోయ అనుమేష్ అనే వ్యక్తిని ఎస్సై చితకబాదినట్లు సోషల్ మీడియా లో గత కొన్ని నెలల క్రితం వైరల్ అయింది. ఇలా జిల్లా పరిధిలోని పలు పోలీసు స్టేషన్లో పోలీసుల తీరుపై అనేక అభ్యంతరాలు వస్తున్నా.. పోలీస్ కంప్లైంట్ అథారిటీల ఏర్పాటులో మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

కర్నూలు , జులై 18 ప్రభాతవార్త ప్రతినిధి:

హైకోర్టు ఆదేశాల మేరకు అథారిటీ ఏర్పాటుకు1093 జీవో జారీ చేసిన సర్కారు.. దాని అమలు పట్టించుకోవడం లేదు. అన్ని పోలీస్ స్టేషన్లలో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించినా.. ఆ దిశగా రాష్ట్రంలో చర్యలు తీసుకోవడం లేదు.పోలీస్ స్టేషన్లలో మానవ హక్కుల ఉల్లంఘనలు పెరిగిపోతున్నాయని, చట్టాలకు లోబడి పనిచేయాల్సిన పోలీస్ వ్యవస్థ అధికారంలో ఉన్న పార్టీలకు కొమ్ముకాస్తోందని ఆ మధ్య సాక్షాత్తు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ విచారం వ్యక్తం చేశారు. అమాయకుల పట్ల పోలీసులు ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడాన్ని ఫిర్యాదు చేసేందుకు ఓ వ్యవస్థ లేకపోవడం వారి హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుంది. 2006లో ప్రకాష్ సింగ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు తీర్పులో పోలీస్ కంప్లైంట్ అథారిటీలను నియమించాలని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. కానీ ఆ దిశగా సర్కారు చర్యలు చేపట్టడం లేదు.ఆంధ్రప్రదేశ్‌లో గత కొంత కాలంగా అక్కడక్కడా పోలీసుల వ్యవహార తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంలో పోలీసు ఫిర్యాదుల ప్రాధికార సంస్థల ఏర్పాటు తప్పనిసరి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పోలీస్ స్టేషన్లలో నిందితులు చిత్రహింసలకు గురికాకూడదనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు 2015లో డి.కె బసు వర్సెస్ స్టేట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్ కేసు తీర్పులో వెల్లడించింది.

• వివరాలు 2లో

## మృత్యువులోనూ.. వీడని మూడుముళ్ల బంధం..!

- మంత్రాలయంలో తీరని విషాధం
- భార్య మృతి తట్టుకోలేక.. గుండెపోటుతో భర్త మృతి

మంత్రాలయం, జూలై18, ప్రభాతవార్త;

మృత్యువులోనూ వీడని మూడు ముళ్ల బంధం. మూడు ముళ్ల వేసి కట్టుకున్న భార్య కేన్సర్ వ్యాధితో మృతిచెందిన విషయం తెలుసుకున్న భర్త గుండెపోటుకు గురై మృతిచెందిన విషాధకర ఘటన నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంత్రాలయం లోని రామచంద్రనగర్‌లో కమసలి మల్లికార్జున (70), నాగరత్నమ్మ(60) నివాసముంటున్నారు. భార్య నాగరత్నమ్మకు గత కొంతకాలంగా కేన్సర్ వ్యాధితో బాధపడుతూ ఉండేది. ఆమె చికిత్స కోసం భర్త మల్లికార్జున(70) తనకున్న ఆస్తి అమ్మి చికిత్స చేయించారు. అయితే నయంగాక గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతిచెందింది. విషయం తెలుసుకున్న భర్త రోధిస్తూ గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. భారా ్య,భర్త ఇద్దరూ ఒకేరోజు మృత్యువాతకు గురికావడంతో చూపరులను కంటతడి పెట్టించింది. ఎక్కడికి వెళ్లినా భార్య, భర్త కలిసి వెళ్లేవారని స్థానికులు చర్చించుకుంటున్నారు.



## సంక్షేమం, అభివృద్దే మా ధ్యేయం..

- మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి



కొలిమిగుండ్ల, జూలై 18, ప్రభాతవార్త:

కొలిమిగుండ్ల మండల పరిధిలోని తుమ్మలపెంట గ్రామంలో శుక్రవారం సపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించారు.అనంతరం బహిరంగ సభలో మాటా ్లడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి మాధ్యేయం అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెన్షన్ పెంచిన ఘనత, తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది ఉన్నా అందరికి తల్లికి వందనం వర్తింపచేసిన ఘనత మరియు ఆడపడుచులకు దీపం పథకం కింద 3 గ్యాస్ సిలిండర్‌లను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికి సంక్షేమం, అభివృద్ధిపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు . గతంలో నాపై 11 కేసులు వైసీపీ ప్రభుత్వం పెట్టిందని మాప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతిపక్ష మాజీ ఎమ్మెల్యేపై ఒక్కకేసు కూడ పెట్టలేదన్నారు. గ్రామాల్లో నాయకులు ఎక్కడో కూర్చొని మిమ్ములను రెచ్చగొట్టె విధంగా వారు మాట్లాడితే వారి మాటలు నమ్మి మీరు గ్రామాల్లో రెచ్చిపోయి మీరు మీ కుటుంబాలు ఇబ్బందులు పడవద్దని ప్రతి ఒక్కరు ప్రశాంత జీవితం గడపాలన్నదే మా ధ్యేయం అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయచేస్తాం కానీ ఎన్నికల అనంతరం అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారిస్తామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి 2019 ఎన్నికల్లో 151 సీట్లు ఇస్తే 2024లో 11 సీట్లకు పరిమితం చేశారని ప్రతిపక్ష హోదా కూడ ప్రజలు ఇవ్వలేదని ఆయన గుర్తుపెట్టుకోవాలన్నారు. ఇప్పుడు పాదయాత్ర చేసి ప్రజల ముందుకు వస్తానని చెబుతున్నారు. మా ప్రభుత్వం తల్లికివందనం ఇచ్చినందుకా, మూడు సిలిండర్లు ఇచ్చినందుకా మరియు అభివృద్ధి చేసినందుకా అని ప్రశ్నించారు. గ్రామ టిడిపి నాయకులు గ్రామంలోని కాల్వలు మరియు సీసీ రోడ్డు, వితంతువుల పెన్షన్లు, పెరాలసిస్ బాధితులు వీరికి పెన్షన్లు కల్పించాలని ఆయన దృష్టికి తెచ్చారు. ఆయన వీధిలో పర్యటించేటప్పుడు అధికారులకు అక్కడికక్కడే అదేశాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో తుమ్మలపెంట నాయకులు విఆర్ లక్ష్మీరెడ్డి, నంద్యాల రామేశ్వర్‌రెడ్డి, జయలక్ష్మిరెడ్డి, పులి ప్రకాష్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి తదితర గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయలసీమలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యం

- టిడిపి హయాంలోనే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి
- జిఎన్ఎస్ఎస్‌కు కృష్ణాజలాలను విడుదల చేసిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



పాములపాడు రూరల్, జూలై 18, ప్రభాతవార్త:

రాయలసీమ జిల్లాల్లోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్ వద్ద పూజలు నిర్వహించి ఎమ్మెల్యేలు గిత్తా జయసూర్య, బుడ్డా రాజేఖర్‌రెడ్డిలతో కలిసి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి బటన్ నొక్కి జిఎన్ఎస్ఎస్‌కు కృష్ణా జలాలు విడుదల చేశారు. అనంతరం కృష్ణమ్మకు పసుపు, కుంకుమ శార జలహారతి ఇచ్చారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి బీసీ మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌తో మొదలు నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు



టిడిపి ప్రభుత్వంలోనే ప్రాజెక్టులు మొదలుపెట్టి పూర్తిచేయడం జరిగిందన్నారు. గోరుకల్లు ప్రాజెక్టు 2014-19 మధ్యలో రూ.300 కోట్లతో చంద్రబాబు హయాంలో పూర్తిచేయడం జరిగిందన్నారు. 6 టిఎంసిల నుండి 12 టిఎంసిల వరకు నీటిని తేవడం చంద్రబాబు ఘనత అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కమిషన్ల కోసమే పనులు చేసి ఎలాంటి పనులు పూర్తిచేయలేదన్నారు. గాలేరు నగిరి పనులను గాలికొదిలేశారన్నారు. ఈమధ్య కాలంలో గోరుకల్లుకు మరమ్మత్తుల కోసం రూ.2.30 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో రాయలసీమ జిల్లాలకు సాగునీటిని అందించేందుకు ధృడసంకల్పంతో ఉందన్నారు. జిఎన్ఎస్ఎస్ నుండి గోరుకల్లు రిజర్వాయర్, అవుకురిజర్వాయర్, కడప గండికోట రిజర్వాయర్లకు నీటిని నింపి చిత్తూరు జిల్లా నగరి వరకు ఈ జలాలు వెళ్తాయన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి మెయింటెన్స్‌కు కూడ నిధులు మంజూరు చేయలేదన్నారు. ఈప్రభుత్వంలో రూ.22 కోట్ల మంజూరు చేయడం జరిగిందని అవి కూడ నీటి సంఘాల ప్రసిడెంట్‌ల ద్వారా పనులుచేయడం జరిగిందన్నారు. చంద్రబాబు రాయలసీమను సస్యశ్యామలం చేయడమే ఆయన ధ్యేయమన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఇరిగేషన్ సిఈ కబీర్ బాషా, ఎస్ఈ ప్రతాప్, ఈఈ వేణుగోపాల్‌రెడ్డి, తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడిఓ చంద్రశేఖర్, నీటి సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, టిడిపి నాయకులు పలసాని మహేశ్వర్‌రెడ్డి, మధుసూధన్‌రావు, గజ్జల భాస్కర్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఇక జీవితం.. రిమోట్ కంట్రోల్..!

**ముందు డబ్బు కడితే సౌకర్యం లేదంటే కట్... కరెంట్ సరఫరా లో స్మార్ట్ మీటర్లు**




**ఇదేందో చూస్తుండగానే ప్రపంచం మారుతోంది. ఎప్పటికప్పుడు మార్పులు చోటు చేసుకుంటూనే వున్నాయి. సాంకేతిక విప్లవం తో పరిజ్ఞానం పెరిరి పోతుంది. మనజీవితతం మన అదుపులో లేకుండా పోతుంది. అంతా రిమోట్ మయం అవుతుంది. ఇప్పటికే అన్నింటా సాంకేతిక చొరబడుతుంది. ఇప్పటికే సెల్ ఫోన్ రీఛార్జ్ చేయక పోతే సర్వీస్ నిలుపు తారు. ఫ్రీ పెయిడ్ పోస్ట్ పెయిడ్ విధానాలతో సెల్ కంపెనీలు వినియోగదారులపై గుత్తదిపత్యాన్ని చాటు చాటుకుంటున్నాయి. సెల్ రీఛార్జ్ చేసుకోవటం ఆలస్యం ఐతే క్షణాల్లో సేవలు బంద్ ఔతాయి. సెల్ వినిమయం పూర్తిగా కంపెనీ కంట్రోల్ యింది. ప్రస్తుతం ఇప్పుడు ప్రభుత్వం కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగంచి వసూళ్ల అమలుకు పూనుకుంది. కరెంట్ సరఫరా లో స్మార్ట్ మీటర్ల అమలులోకి తెచ్చింది. సెల్ ఫోన్ విధానం లాగానే కరెంట్ మీటర్లు ఇకపై రీఛార్జ్ చేసుకుంటూనే విద్యుత్ సరఫరా అవుతుంది. లేదంటే కరెంట్ కట్. విధానం పట్ల భిన్నభిప్రాయాలూ వ్యక్తం అవుతున్నాయి.**

కర్నూలు, 19 జూలై, ప్రభాతవార్త ప్రతినిది :

మనకంటే ముందుగానే స్మార్ట్ మీటర్ల విధానం అమెరికాలో అమలులో ఉంది. ప్రస్తుతం మనదేశంలో అన్ని రాష్ట్రాల్లో అమలులో చేస్తున్నారు. కర్నూలు జిల్లా వ్యాపితంగా మీటర్లు బిగిస్తున్నారు. వీటిని ముందుగా ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సముదాయలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాలలో అమరచ్చు తారు. స్మార్ట్ మీటర్లు ఉచితంగానే బిగిస్తారు. ప్రతి మీటరకు చిప్ ను ఏర్పాటు చేస్తారు. ఈ చిప్ కు వినియాగదారుడి మొబైల్ స్మాట్ ఫోన్ కు అనుసంధానం చేస్తారు. విద్యుత్ వినియోగం వివరాలు,రీఛార్జ్ అలర్ట్ మెసేజ్ లు మొబైల్ సెల్ కు ఎప్పటికప్పుడు వస్తుంటాయి. రీఛార్జ్ అలెర్ట్ మెసేజ్ లు సెల్ ఫోన్ తరహాలో నే ఒకటి రెండు రోజుల ముందుగానే వస్తాయి. అంతేకాకుండా ఫ్యాన్, టీవీ, ఫ్రిజ్ తదితర విద్యుత్ పరికరాలకు ఎన్ని యూనిట్ల కరెంట్ఖర్చవుతుందనే వివరాలు స్మార్ట్ మీటర్లు తెలుపుతాయి. ఈ మీటర్లతో రీడింగ్ తీసే పని ఉండదు. అలాగే లైన్ మెన్ లకు కరెంట్ కట్ చేసే పని లేదు. ఈ మీటర్లతో అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, నష్టాలు, కష్టాలు, ఉపాధివకాశాలు పోయే ప్రమాదం లేకపోలేదు. వృద్దులకు, నిరక్షరసులకు చిక్కులు వస్తాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికి నిరక్షరాస్యులు ఉన్నారు. ప్రతి ఒక్కరికి స్మార్ట్ ఫోన్ లు లేవు. స్మార్ట్ ఫోన్ లు ఓపెరేట్ చేసే విధానం అందరికి రాదు. అంతేకాక మీటర్ రీడింగ్ పనివారికి పని లేకుండా పోతుంది. అలాగే కాంట్రాక్టు పని ఉండదు. రీడింగ్ తీసే పనిలో వేలాది మందికి ఉపాధి పొందుతున్నారు. వీరంతా నిరుద్యోగులు అవుతారు. అలాగే పేద మధ్య తరగతి వారికీ రీఛార్జ్ సరైన సమయం లో చేసుకోకపోతే కరెంట్ కష్టాలు తప్పవు.పేదల పరిస్థితి ఏమిటనే ప్రశ్నలు ఉదయస్తున్నాయి. అత్యవసరమైనప్పుడు క్రెడిట్ సౌకర్యం కల్పించారు.మరుసటి రీఛార్జ్ లో ఆ బకాయిలో మైనస్ చేస్తారు.అయితే పేదలకు కష్టాలు తప్పవనే అభిప్రాయం ఉంది.ఐతే ఈ విధానంనాతో ప్రభుత్వాానికి కచ్చిమైన ఆదాయం వస్తుంది. పెద్ద పెద్ద ప్రరిశ్రామిక వేత్తలు కోట్లలో బకాయిలు ఉన్నారు. చాలపరిశ్రమలు వందల కోట్ల విద్యుత్ అప్పుల్లో ఉన్నాయి. బకాయిల పై కోర్ట్ ల్లో కేసులు నడుస్తున్నాయి.బకాయిలు వసూళ్లకు ప్రభుత్వాలు తంటాలు పడుతున్నాయి.ఐతే ఇకపై ఆ ఇబ్బందులు ఉండవు. కరెంటు దుర్వినియోగం స్మార్ట్ మీటర్ల ద్వారా అరికట్టవచ్చు. స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే నష్టాలు కొందరు వినియోగదారులకు స్మార్ట్ మీటర్ల వల్ల బిల్లులు పెరిగే అవకాశం ఉంది. ఎందుకంటే మీటరు ఖచ్చితమైన వినియోగాని కొలుస్తాయి. మరియు వినియోగదారులు తమ వినియోగ అలవాట్లను మార్చు కోకపోతే బిల్లులు పెరగవచ్చు. నెట్వర్క్ అంతరాయాలు లేదా మీటరు పనిచేయకపోవడం మీటర్ ఏర్పాటుకు అధిక ఖర్చులు ఉంటాయి వాటిని వినియోగదారులే భరించాల్సి ఉంటుంది. మీటర్ల పై వినియోగదారునికి తగినంత అవగాహన లేదు. ఇది గందరగోళానికి గురి చేస్తుంది. ఇదిలా ఉండగా వామపక్ష పార్టీలు స్మార్ట్ మీటర్లపై పెద్ద ఎత్తున ఆందోళలనలు చేస్తున్నాయి. ఈ మీటర్ల వలన సామాన్య, మధ్యతరగతి ప్రజలు, రైతులు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వీటిని వెంటనే తొలగించాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి

## సమయపాలన పాటించని అధికారులు..!

ఆదోని రూరల్ జూలై 18 ప్రభాతవార్త :

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయాలు. సచివాలయ ఉద్యోగస్తులు మాత్రం సమయపాలన పాటించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రభుత్వానికి చెడు పేరు చేస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు వేరోల్లోకెళితే డానాపురం గ్రామంలో గురువారం దాదాపు పదిన్నర గంటల సమయం అయితున్న సచివాలయం తెలుసుకొని పరిస్థితి. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కరించేందుకు వేలకవేలు జీతాలు ఇస్తూ సచివాలయం ఏర్పాటు చేసి ఉద్యోగస్తులు నియమిస్తే సమయపాలన పాటించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని డానపురం గ్రామ ప్రజలు వాపోయారు




## టిడిపి నాయకుడు మెహబూబ్ ఖాన్‌పై.. వైసీపీ కార్పొరేటర్ హత్యాయత్నం..!

: దాడిని ఖండించిన టిడిపి నేతలు



కర్నూల్ హాస్పిటల్ జూలై 17 ప్రభాతవార్త :

కర్నూలు నగరంలోని 10వ వార్డు వైసీపీ కార్పొరేటర్ యూనుస్ తనపై కత్తితో పొడిచి హత్యాయత్నం చేసినట్లు 10వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మెహబూబ్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం దర్వేష్ ఖాద్రి మసీదు వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గురువారం రాత్రి బైక్‌పై ఇంటికి వెళుతుండగా ఖడక్‌పుర ప్రాంతంలో కత్తి, ఇనుపరాడ్లతో తనపై దాడిచేసినట్లు ఆయన చెప్పారు. ఈ దాడిలో కార్పొరేటర్

# పాతపెన్షన్ పునరుద్దరణ కొరకు రోడ్డెక్కిన ఉపాధ్యాయులు..

**– కేంద్రం అనుసరిస్తే రాష్ట్రం వ్యతిరేకించడం భావ్యమా?**



**కర్నూలు విద్య, జూలై 18, ప్రభాతవార్త :** పాతపెన్షన్ విధానాన్ని అమలుచేయాలన్న డిమాండ్‌తో డిఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం అధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాలు సంఘీభావంగా కలిసిన నిరసన కార్యక్రమం కర్నూలు ధర్నా చౌక్ వద్ద నిర్వహించబడింది. ఫోరం కో కన్వీనర్లు ఎన్ వెంకటేశ్వర్లు, ఎస్ మజార్ ఉశేన్ ఎస్ పి, మంగళ లక్ష్మీల అధ్యక్షతన ధర్నా నిర్వహించి అనంతరం ర్యాలీగా కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేసి జిల్లా కలెక్టర్‌కు వినతిప త్రం అందజేశారు. సిపిఎస్ అమలుకు ముందు నోటిఫికేషన్ విడుదల ఉద్యోగానికి ఎంపికైప్పటికి వివిధ కారణాలతో ఆలస్యంగా ఉద్యోగంలో చేరిన వారికి పాతపెన్షన్ విధానం వర్తింపచేయాలనే ఉద్దేశంతో ఈనిరసన చేపట్టినట్లు కేం ద్ర పెన్షన్ శాఖ ఉత్తర్వుల ప్రకారం నోటిఫికేషన్ అధారంగా ఎంపికైన వారిని పాత పెన్షన్ పరిధిలోకి తీసుకోవాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నా రా ష్ట్ర ప్రభుత్వం వాటిని పూర్తిగా అమలుచేయకపోవడం అవేదన కలిగిస్తుందని, గోకా, కర్నాటక, మహారాష్ట్ర, మద్యప్రదేశ్, పంజాబ్, హరియాణ, ఢిల్లీ పలు రాష్ట్రాల్లో పాత పెన్షన్ అమలు చేస్తున్న నేపథ్యంలో ఏపీలో మాత్రం కొద్దిమంది ఐఏఎస్ అధికారులకు మాత్రమే వర్తింపజేసి అదేనోటిఫికేషన్ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు, కానిస్టేబుల్స్‌ను విస్మరించడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమన్నారు. విద్యాశాఖలో 7361 మంది హోంశాఖలో 1821మంది ఇతర శాఖల్లో 1800 మంది మొత్తం 10.982 మంది ఈవిధంగా అన్యాయానికి గురవుతున్నారని వివరించారు. కొత్త సౌకర్యాలు కోరడం లేదని గతంలో విడుదల అయిన నోటిఫికేషన్ తమకు రావాల్సిన హక్కులను సెంట్రల్ మెమో 57 ప్రకారం పాతపెన్షన్ అమలుచేయాలన్నారు. ఈనిరసన కార్యక్రమంలో ఏపీజేఏసీ స్టేట్ నాయకులు హృదయరాజు, ఏపీయుస్ సత్యనారాయణ, యూటిఎఫ్ రవికుమార్, ఎస్టీయు గోకారి, పిఆర్టీయు కృష్ణారెడ్డి, టిఎన్‌యు ఎస్ మీసాల బజారన్న, ఫ్యాప్టో సేవాలాల్ నాయక్, 1938 ఏపీటిఎఫ్ మాదవస్వామి, ఏపీ-జిటిఏ రమణయ్య,ఏపీ-బిటిఏ భాస్కర్, ఏపీసిపిఈఏ శివారెడ్డి, ఏఎల్‌టిఏ సలీం బాషా, ఏవోటిఎఫ్ వెంకటరాముడు తదితర సంఘాలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన వెలుగు సిసి, లీగల్ కో- ఆర్డినేటర్‌కు ఘన సన్మానం

**– ఉత్తమ సేవలు అందించిన వారు అభినందనీయులు ఎపిఎం కళావతి**



**పగిడ్యాల, జూలై 18,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం నెహ్రూనగర్ క్లస్టర్ కో-ఆర్డినేటర్ (సిసి)గా పనిచేసిన ఉమామహేశ్వరి, నందికొట్కూరు డివిజన్ లీగల్ కో-ఆర్డినేటర్‌గా పనిచేసిన ఇస్మాయిల్ బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో శుక్రవారం ఎపిఎం కళావతి ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్యా, బుక్‌కీపర్లు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎపిఎం కళావతి మాట్లాడుతూ ఉద్యోగస్తులకు బదిలీలు సర్వసాధారణమనీ ప్రభుత్వ ఆదేశాలమేరకు బదిలీకాకతప్పదన్నారు. పగిడ్యాల మండల మహిళా సమాఖ్యా జిల్లాలో ప్రథమ స్థానంలో వుందనీ, అందుకు ఎందరో కృషి చేశార్నారు. వారు వేసిన పునాదులవల్లే జిల్లాలో ప్రత్యేక గుర్తింపు వుందన్నారు. నెహ్రూనగర్ క్లస్టర్ కో-ఆర్డినేటర్ (సిసి) ఉమామహేశ్వరి ఐదు సంవత్సరాలుగా ఉత్తమ సేవలు అందించినందుకు అమె సేవలను గుర్తించి ఉత్తమ సిసిగా జిల్లా కలెక్టర్ రాజకుమారి చేత ప్రశంసాపత్రం అందుకోవడం అభినందనీయమన్నారు. ఉమామహేశ్వరి కర్నూలుకు బదిఇలీఅయ్యారని అమె స్థానంలో స్వర్ణమేరి బాధ్యతలు చేపట్టారన్నారు. లీగల్ కో-ఆర్డినేటర్‌గా పనిచేసిన ఇస్మాయిల్ అందరికీ సుపరిచితుడనీ మంచి అవగాహన కల్గిన ఆయన ఎందరికో సూచనలు సలహాలు ఇచ్చి ఇత్తమ సిబ్బందిగా తీర్చిదిద్దారన్నారు. ఇస్మాయిల్ ఆత్మకూరు (చెంచు) బదిలీ కావడంతో ఆయన స్థానంలో సుమతి బాధ్యతలు చేపట్టారన్నారు. ఉమామహేశ్వరి, ఇస్మాయిల్ ఉత్తమ సేవలు అందించారనీ వారిని స్ఫూర్తిగా తీసుకుని మండల మహిళా సమాఖ్యాను బలోపేతం చేసి జిల్లాలోనే మంచి గుర్తింపు తీసుకొని రావడానికి కృషిచేయవలసిన బాధ్యత మన అందరిపైన ఎంతో వుందనీ ఎపిఎం కళావతి తెలిపారు. పూలమాలువేసి ఘనంగా సన్మానం చేశారు. బదిలీపై వెళ్తున్న వారికి వీడ్కోలు తెలుపుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిసి స్వర్ణమేరి, లీగల్ కో-ఆర్డినేటర్ సుమతికి స్వాగతం పలుకుతూ వారికి సన్మానం చేశారు. సన్మానం చేసిన మండల మహిళా సమాఖ్యా, బుక్‌కీపర్లకు ఉమామహేశ్వరి, ఇస్మాయిల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు జంగిలయ్య, శ్రీనివాసులు, నాగన్న, స్వర్ణకుమారి, సుమతి అకౌంటెంటు నాగకుమారి, మండల మహిళాసమాఖ్యా అధ్యక్షురాలు నిర్మలాదేవి, కాద్యర్శి నిర్మళ, కోశాధికారి నర్సమ్మ పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు పాత పద్ధతిలోనే మస్టర్ వేయాలి



**నందికొట్కూరు, జూలై 18, ప్రభాతవార్త :** మున్సిపాల్టిలోని పారిశుధ్య కార్మికులకు యధావిధిగా పాత పద్ధతిలోనే మస్టర్ విధానాన్ని అమలు చేయాలని మున్సిపల్ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ జిల్లా అధ్యక్షులు వి.రఘురాంమూర్తి మాట్లాడుతు మేజర్ గ్రామ పంచాయితీ ఉన్నప్పటి నుండి మున్సిపాల్టిగా ఏర్పడినప్పటికి కార్మికులకు ఉదయం మస్టర్ 5.30 గంటలకే మస్టర్ విధానం ఉండేదని, ప్రస్తుతం ఆ విధానాన్ని 4.30కి మార్చడం వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతారని కావున పాత పద్ధతినే కొనసాగించాలని ఆయన కోరారు. లేని పక్షంలో కార్మికులతో ఆంధోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, భాస్కర్, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విరుపాక్షి మీరు మాట్లాడాల్సిందిరోడ్లపై కాదు అసెంబ్లీలో



**ఆస్పరి, జూలై 18, ప్రభాతవార్త :** ఆలూరు ఎమ్మెల్యే బూషినే విరుపాక్షి ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడకుండా రోడ్లపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఐస్తానిక గాంధీ పార్కులో టిడిపి నాయకులు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతు స్తానిక అంబేద్కర్ సర్కిల్‌లో ఎమ్మెల్యే విరుపాక్షి, వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలతో కలిసి ఆస్పరి మండలంలో త్రాగునీటి సమస్య పరిష్కారించాలని రోడ్లపై రాస్తారోకో నిర్వహించడం ఏంటని వారు ప్రశ్నించారు. ఆలూరు ప్రజలు వారి సమస్యలు పరిష్కారిస్తావని ప్రజలు నిన్ను ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని. అసెంబ్లీకి వెళ్ళకుండా రోడ్లపై మాట్లాడడం తగదని, ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో జిల్లా పరిషత్‌లో కానీ మండల పరిషత్‌లో ఎందుకు తాగునీటి సమస్యను పరిష్కారించలేదన్నారు. నీటి సమస్యపై స్తానిక టిడిపి నాయకులు యువగళంలో నారా లోకేష్ దృష్టికి తీసుకును వెళ్ళడం జరిగిందని, కూటమి ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధిఓ ముందుంటుదని వారు తెలిపారు. మాజీ ఎంపిటిసి మల్లికార్జున, టిడిపి మండల యూత్ కన్వీనర్ రఘుయాదవ్, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ సంజన్న, సుదర్శన్, రామదాసు, శివారెడ్డి, బాలన్న, వీరేష్, శ్రీనువాసులు, తిప్పన్న, రామాంజనేయుఉ, మురళి పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం కల్పిస్తోంది

**– రైతులు యూరియాను సద్వినియోగం చేసుకోవాలి – యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం – రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**



**దేవనకొండ, జూలై18, ప్రభాతవార్త ;** రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం అందిస్తోందని, యూరియాను సద్వినియోగం చేసు కోవాలని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని జిల్లె డబుడకల గ్రామంలో రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అందించిన సబ్సిడీ యూరియాను ఆమె రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రభుత్వం ఇప్పటికే పుష్కలంగా యూరియాను సరఫరా చేస్తోందన్నారు. రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియాను పొందాలని సూచించారు.

## దేవనకొండ మండల అభివృద్ధికి కృషి చేయాలని సీఎంకు వినతి

**– సీఎంను కలిసిన విన్నవించిన కాకర్ల శాంతికుమార్**



**దేవనకొండ, జూలై18, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లాలో వెనకబడిన దేవనకొండ మండల అభివృద్ధికి కృషి చేయాలని నంద్యాల జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడిని కర్నూలులోని ఓర్వకల్ విమానాశ్రయంలో జిల్లా టీడీపీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు, మాజీ డీవీఎంసీ సభ్యులు కాకర్ల శాంతికుమార్ కోరారు. ఈ మేరకు సీఎంకు వినతి పత్రం అందించారు. క్రీడా మైదానం ఏర్పాటు, పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అభివృద్ధి చేయడం, వ్యవసాయ మార్కెట్ లేదా మినీ రైతు సేవా కేంద్రం ఏర్పాటు, సబ్‌రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలో సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

## ఫిజియోథెరిపై అవగాహన

**దేవనకొండ, జూలై18, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలోని మండల పరిషత్ సమావేశ భవనంలో తహసీల్దార్ రామాంజనేయులు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బందికి ఫిజియోథెరపిపై అవగాహన కల్పించారు. నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఫిజియోథెరపిస్టులు మహేష్, వెంకటరమణలు మాట్లాడుతూ ప్రతిరోజూ వ్యాయామం యోగాలో భాగంగా ఫిజియోదథరపిపై సమయాన్ని కేటాయించి జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలన్నారు. ఫిజియోథెరిపి వల్ల కలిగే లాభాలు, వాటి వల్ల ఉపయోగాల గురించి వివరించారు. ఈ కారర్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ అమీనాబేగం, ఆర్ఐ విజయభాస్కర్, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, ఏఎస్ఓ హరిబాబు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## నునుసరాల గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



**తుగ్గలి,జూలై 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నునుసరాల గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు, సాగునీటి సంఘం డైరెక్టర్ రామాంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం తహాసిల్దార్ రవికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు తమ గ్రామంలో 450 నుండి 500 మంది ఓటర్లు ఉన్నారని, అయితే ప్రతి ఎన్నికల సమయంలో మూడు కిలో మీటర్లు ప్రయాణించి బొందిమడుగుల గ్రామానికి వెళ్ళి ఓటు వేయాల్సిన పరిస్థితి అని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని, వర్షాలు పడుతున్న అలాగే వెళ్ళాలని వారు తెలిపారు. కావున మా గ్రాఆమమైన నునుసరాల లో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. టిడిపి నాయకులు పలికొండ రంగారెడ్డి, దేవదాసు, రాజన్న, మద్దిలలేటి, మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.

## వచ్చే నాలుగేళ్లలో ఆలూరు ప్రాంతం అభివృద్ధికి సీఎం కృషి

**– సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వైకుంఠం జ్యోతి**

**– అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు**

**ఆలూరు, జూలై18, ప్రభాతవార్త;** వచ్చే నాలుగేళ్లలో ఆలూరు ప్రాంతం అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు కృషి చేయనున్నారని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం జ్యోతి అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని హత్తిబెళగల్ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వారు పాల్గొని ప్రజలకు సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి, పథకాలు అందుతున్నాయా లేదానని అడిగి తెలుసుకున్నారు. వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ ఇటీవల నంద్యాల జిల్లాలో పర్యటించిన సీఎం చంద్రబాబునాయుడికి ఆలూరు ప్రాంత సమస్యలను విన్నవించడం జరిగిందన్నారు. ఆలూరు ప్రాంత అభివృద్ధికి అన్నివిధాలా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చాదన్నారు. వచ్చే నాలుగేళ్లలో ఆలూరు నియోజకవర్గంలో సాగు, తాగునీటి కష్టాలు తీరనున్నాయని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు హయాంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా తమదృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. టీడీపీ నాయకులు బెంగళూరు కిషోర్, హొళగుంద నాయకులు వెంకటగిరి, వలీబాషా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డు డైరెక్టర్ బాషకు సన్మానం

**తుగ్గలి, జూలై 18, ప్రభాతవార్త:** పత్తికొండ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్‌గా భాధ్యతలు స్వీకరించిన చెన్నంపల్లి మాభాషను మాజీ జడ్పీటిసి చైర్మన్ బత్తిన వెంకట్రాముదు,ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో-కన్వీనర్ రామ్‌కొండ వెంకటేశ్వర్లు పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం చెన్నంపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతు తెలుగుదేశం పార్టీలలో క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకులను, కార్యకర్తలను గుర్తించి వారికి పార్టీ అధిష్టానం, ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ న్యాయం చేస్తారని తెలిపారు. మాబాషకు పదవి రావడానికి సహాకరించిన ఎమ్మెల్యేకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి నాయకులు బత్తిన దేవేంద్ర, అక్బర్, కోటేష్‌గౌడ్, రామయ్య, రాజు పాల్గొన్నారు.

## రిజర్వాయర్ మరమ్మత్తులకు నిధుల మంజూరుపై హర్షం

**– రూ.36 కోట్లు నిధులు విడుదల చేస్తామని సీఎం చంద్రబాబునాయుడు హామీ**

**– హామీ ఇచ్చిన సీఎం చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపిన టీడీపీ మండల కన్వీనర్**

**గడివేముల, జూలై18, ప్రభాతవార్త;** అలగనూరు రిజర్వాయర్ మరమ్మతు పనులకు అవసరమైన రూ.36 కోట్లు నిధులను విడుదల చేసి త్వరితగతిన పూర్తి చేస్తామని గురువారం నందికొట్కూరు నియోజకవర్గంలో పర్యటించిన సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడం సంతోషంగా ఉందని టీడీపీ గడివేముల మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అలగనూరు రిజర్వాయర్ మరమ్మతు పనులకు హామీ ఇచ్చిన సీఎం చంద్రబాబునాయుడికి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి గడివేముల గ్రామం, మండలం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రూ.3 కోట్లతో పనుల ఉపూర్తి కావాల్సి ఉండగా వైసీపీ పార్టీ నాయకుల కాలయాపన వల్ల ఇప్పుడు రూ.36 కోట్ల వరకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు, మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు సీతారామిరెడ్డి, సంజీవరెడ్డి, గ్రామ సర్పంచ్ రవణమ్మ, యువ నాయకులు శివనాగిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు షణ్ముఖరెడ్డి, రమణారెడ్డి, దేశం రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, మూలింటి మాలిక్‌బాషా, మాజీ సర్పంచ్ జమాల్‌బాషా, షఫీ, మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ ఎంపీటీసీ మృతి

**దేవనకొండ, జూలై18, ప్రభాతవార్త;** మండలంలోని కుంకనూరు గ్రామ మాజీ ఎంపీటీసీ కుమ్మరి మహాదేవప్ప(78) అనే వ్యక్తి అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ రాష్ట్ర శాలివాహన చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, రాజవేఖరగౌడ్‌లు కుమ్మరి మహాదేవప్ప భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎంపీటీసీ కుమ్మరి మహాదేవప్ప చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

## విధులకు గైర్హాజరైన వారిపై చర్యలు- ఎంపీడీఓ వరలక్ష్మి

**హాలహర్వి, జూలై18, ప్రభాతవార్త;** విధులకు గైర్హాజరైన సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని బాపురం గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ వరలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశరు. సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీస్, ఏఎన్ఎం, అగ్రికల్చర్ అసిస్టెంట్లతో పాటు మరికొంతమంది సిబ్బంది విధులకు దుమ్మా కొట్టారు. దీంతో సచివాలయంలో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. సచివాలయంలో ఎవరూ లేకపోవడంతో ఎంపీడీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూమెంట్ రిజిస్టర్‌లో కూడా తాము ఎక్కడికి వెళ్తున్నారో కూడా రాయలేదన్నారు. విధులకు దుమ్మా కొట్టిన సచివాలయ సిబ్బందికి మెమోలు జారీ చేస్తామని ఎంపీడీఓ తెలిపారు.

## రాష్ట్రబీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా బోగోలు శివశంకర్‌నాయుడు

**– రాష్ట్ర బీసీసెల్ నియోజకవర్గనుంచి6మందికి స్థానం రావడానికి శిల్పా చక్రపాణిరెడ్డి**

**వెలుగోడు,జూలై18,ప్రభాతవార్త:** వెలుగోడు మండలంలోని మోతుకూరు గ్రామానికి చెందిన బోగోలు శివశంకర్‌నాయుడు మూడవ సారి వైపాకా రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శిగా స్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం అయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ శ్రీశైల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సహాయ, సహకారాలతో మూడవ సారి రాష్ట్ర సెల్ చోటు దక్కిందని ఎంతగానో రుణపడి ఉన్నారన్నారు. . తనపై నమ్మకం ఉంచి స్థానం కల్పించన వైకాపా వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఎన్నిక చేసినందకు కృతజ్ఞతలుతెలిపారు. తానపై ఉంచి నమ్మకానికి రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని బీసీ కులాలను ఏకతాటిపై తీసుకొని వచ్చి వైకాపా అభివృద్ధి తనవంతు కృషి చేస్తానన్నారు. శిల్పా చక్రపాణిరెడ్డి బీసీ పక్షపాతి అనడానికి వైకాపా రాష్ట్ర సెల్ నియోజకవర్గం నుంచి శివశంకర్‌నాయుడు, లాలుస్వామి, బాలస్వామి, పుల్లయ్య యాదవ్, మునీర్ భాషా, నసురుల్లాఖాన్‌లకు స్థానం కల్పించడమే దానికి నిదర్శమన్నారు. తమనకు స్థానం కల్పించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞత తెలిపారు.

## మాసం గడుస్తున్న ఉర్దు మీడియంకు అందని పాఠ్యపుస్తకాలు

**వెలుగోడు,జూలై18,ప్రభాతవార్త**

వెలుగోడు మండలంలో ఉర్దూమీడియం చదువుచున్న 6వ తరగతి నుంచి 9వతరగతి చదువుచున్న విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై నెల గడస్తున్న నేటి పాఠ్యపుస్తకాలు అంధకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యాశాఖ అధికారులు విద్యార్థులు వెంటనే పాఠ్యపుస్తకాలు అందచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠ్యపుస్తకాలు సకాలం అందకపోతే విద్యార్థులు నష్టపోతారన్నారు. దీనివలన రెండు నెలలకు జరగబోయే ఎఫ్ఏ 1 పరీక్షలలో ఫలితాలు శూన్యమౌతాయని విద్యార్థులు వాపోతున్నారు. ఈ విషయమై మండల విద్యాధికారి బ్రహ్మంనాయక్‌కు వివరణ అడగగా వెలుగోడు మండలంలోని వెలుగోడు, రేగడగూడూరు గ్రామాలలో ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయన్నారు. విద్యార్థుల యూడైస్ ప్రకారం ఇండెంట్ పంపడం జరిగిందన్నారు. దాని ప్రకారం జిల్లా నుండి వచ్చి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని, కానీ లాంగ్వేజ్ పాఠ్యపుస్తకాలు రాలేదు కాబట్టి పంపణీ చేయలేదన్నారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు లాంగ్వేజ్ పాఠ్యపుస్తకంలో తెలుగు, ఇంగ్లీష్, హిందీ కలిపి ఒకే పాఠ్యపుస్తకం ఉంటాయని, ఉర్దూ మీడియం విద్యార్థులు ఉర్దూ, తెలుగు, ఇంగ్లీష్ కాబట్టి ఇంకా మండలానికి రాలేదని ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగిందన్నారు.

## టిడిపి నాయకుడు మెహబూబ్ ఖాన్‌పై..

**వైసీపీ కార్పొరేటర్ హత్యాయత్నం..!**

**(మొదటి పేజీ తరువాయి ) :** యూనుస్‌తో పాటు జావాద్ ఉన్నారన్నారు. వెంటనే స్థానికులు రావడంతో అక్కడి నుండి వారు పారిపోయారన్నారు. లేదంటే తనను చంపేసేవారన్నారు. దీనిపై తన తరుపున 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాది పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు చేసిన సంక్షేమం, అభివృద్ధిని తాను వార్డులో తిరుగుతూ ప్రజలకు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా వార్డుల్లో వేలాదిగా దొంగ ఓట్లు ఉన్నాయన్నారు. ఎన్నోఏళ్లుగా యూనుస్ వర్గం వార్డులో దొంగ ఓట్లు చేర్చారన్నారు. వీటన్నింటినీ తాను వెలికితీస్తున్నానని.. దీన్ని జీర్ణించుకోలేకనే కార్పొరేటర్ తనపై దాడులు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి వ్యక్తులకు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మద్దతు తెలుపుతున్నారన్నారు. ఎవరెన్ని విధాలుగా దాడులు చేసినా తాను మాత్రం తెలుగుదేశం పార్టీ, మంత్రి టి.జి భరత్ వైపే ఉంటానని పేర్కొన్నారు.అనంతరం టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, రాష్ట్ర నాయకులు, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్ పరమేష్ మాట్లాడుతూ టిడిపి నాయకులు మెహబూబ్ ఖాన్‌పై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ఆఫీస్ పై దాడి జరిగితే దీనికి మంత్రి టి.జి భరత్ బాధ్యత తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి చెప్పడం సరైంది కాదన్నారు. గతంలో వాళ్ల అధికారంలో ఉన్నప్పుడు తమపై ఎన్నో దాడులు జరిగాయని.. ఆ సమయంలో తాము ఆ దాడిని వారిపై నెట్టలేదని గుర్తు చేశారు. ప్రశాంతంగా కర్నూలును అభివృద్ధి చేస్తూ ముందుకు వెళుతున్న మంత్రి టి.జి భరత్‌పై బురదజల్లే ప్రయత్నం చేయడం మంచిది కాదన్నారు. వీరి కార్యాలయంపై జరిగిన దాడికి మంత్రి టి.జి భరత్‌కు ఏం సంబంధం అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు రౌడీ రాజకీయాలు మానుకోవాలన్నారు.

## పోలీసు స్టేషన్‌లలో.. మానవ హక్కుల ఉల్లంఘనలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** దేశంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో, జైళ్ల పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని, విజువల్ డేటాను కనీసం ఆరు నెలలు భద్రపరచాలని పేర్కొంది. సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణపై జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అధికారిక పర్యవేక్షణ కమిటీలను నియమించాలని కూడా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. అయితే నేటికీ కొన్ని పోలీస్ స్టేషన్లలో పూర్తి స్థాయిలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయలేదని ప్రభుత్వ నివేదికలు చెబుతున్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలను సహితం రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడంపై, పాలకులకు ప్రజల శ్రేయస్సు, సామాజిక భద్రతపై ఉన్న చిత్తశుద్ధి ఎలాంటిదో స్పష్టమవుతోంది. అణగారిన వర్గాలపైనే..! సుప్రీంకోర్టు ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం పాటించకపోవడం వల్లే కొందరు పోలీసు అధికారులు చట్టాన్ని దుర్వినియోగిస్తూ నిందితులను చితకబాదుతున్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏండ్లు కావొస్తున్నా.. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పోలీసు స్టేషన్లలో నిందితుల కులాలను నమోదు చేస్తున్నారు. దేశంలో 90 శాతానికి పైగా పోలీసు నేరాలు దళిత, గిరిజన, బీసీ కులాలు, రాజకీయ పలుకుబడి లేనివారిపై జరుగుతుండటం విచారకరం. 2014లో అర్నేష్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ కేసు తీర్పులో సుప్రీంకోర్టు అనేక విషయాలను స్పష్టం చేసింది. 1973లోని సెక్షన్ 41 ప్రకారం పోలీసు అధికారి ఏడేండ్లకు పైగా శిక్షపడేలా గుర్తించదగిన నేరాల్లో మేజిస్ట్రేట్ జారీచేసే అరెస్టు వారెంట్ లేకుండానే నిందితులను అరెస్టు చేసే విచక్షణా అధికారాన్ని కలిగి ఉన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను 24 గంటల లోపు మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచాల్సి ఉంటుంది.ఇదే తీర్పులో ఏడు సంవత్సరాలలోపు శిక్ష పడే అన్ని రకాల కేసుల్లో నిందితులకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ చట్టంలోని సెక్షన్ 41ఏ ప్రకారం నోటీసు జారీచేసి మేజిస్ట్రేట్ అనుమతితో అరెస్టు చేయాలని, అంద విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. అయినా కొందరు పోలీసు అధికారులు వాటిని (లెక్క) చేయడం లేదు. తీర్పులో చట్టం ప్రకారం మార్గదర్శకాలను పాటించని పోలీసులపై శాఖాపరంగా, కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలని హైకోర్టులను సుప్రీం ఆదేశించింది. దేశంలో 2014 నుంచి కోర్టు తీర్పును అతిక్రమించిన కొందరు పోలీసులకు కోర్టుధిక్కరణ కింద జైలు శిక్షలు కూడా పడుతున్నాయి. అనేక క్రిమినల్ కేసుల్లో పోలీసులు చట్టాలకు విరుద్ధంగా నిందితులను కొట్టి చిత్రహింసలకు గురిచేసి అమాయకులను తప్పుడు కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచే సమయంలో పోలీసులు కొట్టలేదని నిందితులతో చెప్పిస్తున్న సందర్భాలు ఉంటున్నాయి. అందుకే నిందితులను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచే సమయంలో న్యాయమూర్తి సమక్షంలో నిందితులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. అప్పుడే పోలీసుల నేరాలు బయటికొస్తాయి. అనేక కేసుల్లో మేజిస్ట్రేట్ జారీచేసే అరెస్టు వారెంటు లేకుండానే పోలీసులు నిందితులను అరెస్టుచేసి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు పలు సామాజిక సంస్థల నివేదికలు చెబుతున్నాయి. అథారిటీల అధికారాలు ఇలా..! పోలీస్ కంప్లైంట్ అథారిటీలకు కోడ్ ఆఫ్ సివిల్ ప్రొసీజర్ 1908 చట్టం కింద సివిల్ కోర్టులకు ఉండే అధికారాలు ఉంటాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 246లోని ఏడో షెడ్యూల్లో పేర్కొన్నట్లు రాష్ట్ర పోలీస్ సంస్థలు రాష్ట్రాల ఆధీనంలో ఉన్నాయి. కాబట్టి పోలీస్ కంప్లైంట్ అథారిటీలను నియమించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఆదేశాలమేరకు 2021 జూన్ లో అథారిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు జీవో నం: 1093ను జారీ చేసింది. అయినా నేటికీ అది కార్యరూపం దాల్చలేదు. ఏడు సంవత్సరాలలోపు శిక్షపడే నేరాల్లో నిందితులను అరెస్టు చేయాలంటే పోలీసు అధికారులకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ చట్టం 1973లోని సెక్షన్ 41 ప్రకారం కల్పించిన విచక్షణాధికారాన్ని సవరించాలి. పోలీసు అధికారులు సెక్షన్ 41, 41ఏ ప్రకారం నిందితులను అరెస్టు చేసేముందు మేజిస్ట్రేట్ అనుమతి తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడే కొంత మేరకైనా పోలీస్ అధికారుల అధికార దుర్వినియోగాన్ని తగ్గించవచ్చు. రాష్ట్రంలో రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా పోలీసు స్టేషన్లలో నిందితుల కులాల నమోదు ఆనవాయితీని రద్దుచేయాలి. విద్యార్థులకు ప్రాథమిక విద్య నుంచి పోలీస్ చట్టాలపై, న్యాయ వ్యవస్థపై అవగాహన కోసం పాఠ్యాంశాల రూపంలో బోధించాలి. ఏటా వేలకు పైగా కేసులు..! కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం పోలీసుల నేరాలపై ఫిర్యాదుల సంఖ్య ఏటా వేలకు పైగానే ఉంటోంది. ప్రస్తుతం పోలీస్ కంప్లైంట్ అథారిటీలు లేకపోవడం వల్ల పోలీసు అధికారులు తప్పు చేస్తే బాధితులు పైఅధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. అలాంటి ఫిర్యాదులపై ఉన్నత అధికారులు తప్పు చేసిన పోలీసులను విచారిస్తున్నారు. కానీ ఇలాంటి అంతర్గత విచారణలు దీర్ఘ కాలంపాటు జరగడం, విచారణ నివేదిక కూడా బయటపెట్టకపోవడం వల్ల ప్రజలకు అంతర్గత విచారణలపై నమ్మకం లేకుండాపోతోంది. ఇలాంటి సందర్భాల్లో కింది స్థాయి పోలీసులపై చర్యలు తీసుకున్న సందర్భాలు చాలా అరుదు. అందువల్ల పోలీస్ కంప్లైంట్ అథారిటీలను నియమిస్తే అంతర్గత విచారణను జరిపే ఉన్నత అధికారులకు బదులుగా, అథారిటీలే స్వయంగా విచారించి పోలీసుల వల్ల అన్యాయానికి గురైన బాధితులకు త్వరగా న్యాయం చేసే అవకాశం ఉంటుంది. పోలీసులు చట్టాన్ని అతిక్రమించినట్లు తేలితే వారికి చట్టపరంగా శిక్ష పడుతుంది.

## ప్రజల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే

**– ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా చర్యలు**

**– ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు**



**మద్దికెర, జూలై18, ప్రభాతవార్త;** మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ప్రభుత్వ పథకాల గురించి వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో టీడీపీ పార్టీ ఇచ్చిన మరిన్ని హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో గ్రామంలో ఉన్న సమస్యల గురించి వివిధశాఖల అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయ, మాజీ జెడ్పీటీసీ రాజన్న, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, చంద్రశేఖర్‌గౌడ్, పారా రాఘవేంద్ర, రంగయ్య, రూరల్ సీఐ పులిశేఖర్, ఎస్ఐ విజయ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నదిలో కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడిన రెస్క్యూ టీం

**మంత్రాలయం, జూలై18, ప్రభాతవార్త;** మంత్రాలయంలోని నదిలో కొట్టుకుపోతున్న రచ్చుమర్రి కొప్పురప్ప అనే వ్యక్తిని రెస్క్యూ టీం శుక్రవారం కాపాడింది. రెస్క్యూ టీం చింతకుంట మనోహర్ తదితరులు నదిలో కొట్టుకుపోతున్న వ్యక్తిని చూసి వెంటనే నదిలోకి దూకి కాపాడారు. నదీ ప్రవాహం ఎక్కువగా ఉందని, ఎవరూ నదివైపు వెళ్లరాదని రెస్క్యూ టీం సూచించింది. కాపాడిన రెస్క్యూ టీంకు రచ్చుమర్రి కొప్పురప్ప ధన్యవాదాలు తెలిపాడు.

## దారిద్ర్రేఖదిగువఉన్న వారిని అభివృద్ధిలోకి తేవడం అందరి బాధ్యత

**పగిడ్యాల, జూలై 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా 2047 నాటికి దేశంలోనే 2,3 స్థానాలలో ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టేందుకు పి-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందనీ మండల ప్రత్యేక అధికారి నగేష్ అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ అధ్యక్షతన కార్యాక్రమం జరిగింది. ప్రత్యేక అధికారి నగేష్ మాట్లాడుతూ మండలంలో 1100కు పైబడి బంగారు కుటుంబాలు ఉన్నాయనీ, దారిద్రరేఖకు దివన ఉన్నవారిని అభివృద్ధిలోకి తీసుకునివచ్చేందుకు అందరిపై బాధ్యత ఎంతైనా వుందన్నారు. 75శాతం మార్గ దర్శలుగా తీసుకోవడం జరిగిందనీ ఇంకా మిగిలివున్న వాటిని పూర్తిచేయాలనీ మండల ప్రత్యేక అధికారి నగేష్ అన్నారు. తహశీల్దార్ శివరాముదు, ఎంఈఓ -1, సుభాన్, డిప్యూటీ ఎంపిడిఓ అబ్దుల్ రహిమాన్, పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓలు, గ్రామసచివాలయ సిబ్బంది అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి పదవీవిరమణ తప్పదు

**– ఎపిఎం కళావతి**

**పగిడ్యాల, జూలై 18,ప్రభాతవార్త :** ప్రభుత్వంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి పదవీవిరమణ పొందకతప్పదనీ ఎపిఎం కళావతి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఆంజనేయనగర్ బుక్‌కీపర్‌గా పనిచేస్తున్న పగడం దేవన్న పదవీవిరమణ చేశారు. ఈ సందర్భంగా ఎపిఎం కళావతి ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్యా, బుక్‌కీపర్లు దేవన్నకు దుశ్శాలువాలు కప్పి పూలమాలలువేసి ఘనంగా సన్మానం చేశారు. ఏపిఎం కళావతి దేవన్న చేసిన సేవలను కొనియాడారు. దేవన్న ఆయుఆరోగ్యాలతో సుఖసంతోషాలతో మనుమలు మనుమరాళ్లతో శేషజీవితం గడపాలనీ దేవుని కోరుతున్నామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం కళావతి, లీగల్ కో-ఆర్డినేటర్ సుమతి, సిసిలు జంగిలయ్య, శ్రీనివాసులు, నాగన్న, స్వర్ణకుమారి మండల మహిళా సమాఖ్యా అధ్యక్షురాలు నిర్మళాదేవి, కార్యదర్ధి నిర్మళ, కోశాధికారి సర్సమ్మ, అకౌంటెంటు నాగకుమారి, ఏపిసిఎన్ఎఫ్ సిబ్బంది మురళీ, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చిప్పగిరిలో వెటర్నరీ డాక్టర్ ఉన్నట్లా లేనట్లా..?

: నెలల తరబడి వెటర్నరీ డాక్టర్ లేక ప్రజలు ఇబ్బందులు.. : వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ కు సర్పంచ్ ఫిర్యాదు



**చిప్పగిరి, జులై, 18, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా మారుమూల మండల కేంద్రమైన చిప్పగిరి లో వెటర్నరీ డాక్టర్ ఉన్నట్ల లేనట్లా అని చిప్పగిరి గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు ఆరోపించారు. శుక్రవారం చిప్పగిరి కి వచ్చిన వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏవో) కు గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఇక్కడ వెటర్నరీ డాక్టర్ నెలలు తరబడి లేక ఎప్పుడు పశువులను గ్రామస్తులు వివిధ వ్యాధులపై పశువుల ఆసుపత్రికి తీసుకువస్తే ఆసుపత్రి తాళం వేసి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని అధికారులు విధులు సరిగా నిర్వహించకుంటే మారుమూల గ్రామాల్లో ఏ విధంగా నిర్వహిస్తారో సంబంధిత అధికారులు గమనించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని సేవలను అందించాలని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశిస్తుంటే ముఖ్య మంత్రి ఆదేశాలను చిప్పగిరి మండలంలోని పశువుల డాక్టర్లు పట్టించుకోవడం లేదన్నారు. అంటే విధుల పట్ల భయంలేదా, లేక ఎవరి అడగాలి నెల జీతం వస్తుంది కదా అని ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారా అని ప్రశ్నించారు. శనివారం చిప్పగిరికి వచ్చిన అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ధనంజయుడు, డాక్టర్ అశోక్ కుమార్, సిబ్బందిని సర్పంచ్ నిలదీశారు. వెటర్నరీ డాక్టర్ విధుల పట్ల ఏమిటి అలసత్వం ఇంత నిర్లక్ష్యమా అని అడిగారు. నెలరోజుల నుండి ఆసుపత్రి తలుపులు తెరుచుకోవడం లేదని పేర్కొన్నారు. పశువుల డాక్టర్లు పనితీరుపై ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్కు గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఏవో డాక్టర్ ధనుంజయుడు వివరణ చిప్పగిరి పశువుల డాక్టర్ కు ఆరోగ్యం సరిగా లేనందు వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని వివరణ ఇచ్చారు. దీంతో గ్రామ సర్పంచ్ గ్రామస్తులు మాట్లాడుతూ నెలలు తరబడి రాకుంటే ఆ స్థానంలో వేరే వారిని కేటాయించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులకు లేదా అన్ని అడిగారు.

## అస్సాంలో ఇళ్ల తొలగింపును వెంటనే ఆపాలి..

: ఎస్ డి పి ఐ పార్టీ డిమాండ్

**హొళగుంద జులై, 18, ప్రభాతవార్త :**




అస్సాంలో ఇళ్ల తొలగింపును వెంటనే ఆపాలని ఎస్డిపిఐ పార్టీ డిమాండ్ చేసింది హొళగుంద లోని ఎస్ డి పి ఐ పార్టీ కార్యాలయం ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్ వారి అధ్యక్షతన పాత్రిక శుక్రవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ డి పి ఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ అస్సాంలో జరుగుతున్న పేద మరియు ముస్లింల మరియు అణగారిన వర్గాల ఇళ్ల తొలగింపులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా అస్సాం లో ఉన్న బిజెపి ప్రభుత్వం గోల్పారా జిల్లాలో పైకాన్ ప్రాంతంలో నిర్వహించిన దారుణమైన తొలగింపు చర్యలో దాదాపు 1,080 పైగా కుటుంబాలు రోడ్డున పడ్డారు కుటుంబాలు దాదాపు 70 నుండి 80 సంవత్సరాల నుంచి ఇక్కడే జీవిస్తున్నారు. అంతేకాకుండా వీళ్ళ దగ్గర అన్ని రకాల డాక్యుమెంట్ ఉన్నప్పటికీ వీళ్ళ ఇళ్లను తొలగించడం చాలా బాధాకరం అని అన్నారు పర్యావరణ పునరుద్ధరణ ముసుగులో అమలు చేయబడిన అమానవియ చర్య బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం మానవ గౌరవం మరియు న్యాయం పట్ల ముఖ్యంగా అణగారిన వర్గాల పట్ల చూపుతున్న నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది అని అన్నారు. అంతేకాకుండా ఈ తొలగింపు బహిష్కరణ కార్యక్రమంలో ముస్లింలను లక్ష్యంగా చేసుకోవడం మాకు తీవ్ర ఆందోళన కలిగిస్తుంది అన్నారు.. ఈ దారుణమైన తొలగింపు చర్యలో నష్టపోయిన కుటుంబాలు న్యాయపోరాటం కోసం తన హక్కును వినియోగించుకోవడానికి ఈ తొలగింపు బహిష్కరణ చర్యను వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నప్పుడు అక్కడున్న పోలీస్ సిబ్బంది జరిపిన కాల్పులలో కుతుబుద్దీన్ షేక్ మరణించడం జరిగిందన్నారు. ఈ కాల్పులలో అనేకమంది గాయపడడం జరిగిందని అమాయక ప్రజలపై జరుగుతున్న ఇళ్ల తొలగింపులను వెంటనే ఆపి ఈ తొలగింపు చేపడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అస్సాం ప్రభుత్వాన్ని సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలూరు అసెంబ్లీ కార్యదర్శి హఫీజ్, కార్యవర్గ సభ్యులు, ఫాజిల్, షఫీ బక్షి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధి సారథి చంద్రబాబు నాయుడు

: సుపరిపాలన తొలి అడుగులో మీనాక్షి

**చిప్పగిరి, జులై, 18, ప్రభాతవార్త**



సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు లాంటివని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే ఈ రెండు సాధ్యమని జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు, చిప్పగిరి మండల టిడిపి సీనియర్ నాయకుడు ఏరూరు మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని బంటనహాళ్ గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ సుశీలమ్మ ఆధ్వర్యంలో మండలంలోని నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం, ఉచిత సిలిండర్, వృద్ధాప్య పింఛన్, తో పాటు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీరును తెలుసుకొని ప్రభుత్వ పాలనపై ప్రజలు తెలియజేస్తున్న స్పందన పై హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా ఇంటింటి వద్ద నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం సాయశక్తులా కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు. వెనుకబడిన ఆలూరు నియోజకవర్గం చంద్రబాబుతో అభివృద్ధి సాధ్యమన్నారు. సంవత్సరంలోనే ఇచ్చిన హామీలను ఒకటొకటిగా నెరవేరుస్తూ వస్తున్నాడు అన్నారు. మున్ముందుకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు తదితర వాగ్దానాలను కూడా అమలు చేస్తాడని తెలియజేశారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతునివ్వాలని కోరారు. మాయమాటలు చెప్పి మోసం చేసే ప్రతిపక్ష పార్టీలను నమ్మదండని తెలియజేశారు ఆలూరు బ్రాంచ్ కెనాల్ కు తూమును ఏర్పాటుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు రైతులెవరు అధైర్యపడవద్దని ఖచ్చితంగా ఈ ప్రభుత్వంలో తూము ఏర్పాటు అవుతుంది అన్నారు. టిడిపి యువ నాయకులు సురేష్, డి సీ ప్రెసిడెంట్ దానప్ప, దేగులపాడు ఆంజనేయులు, చంద్ర, నరసింహులు, జనార్ధన స్వామి, భోగి స్వామి, మార్కండ, పురుషోత్తం, రామంజి, శివ, పులికొండ, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమరావతి నగర్ అభివృద్ధే మా ధ్యేయం..

: కౌన్సిలర్ లలితమ్మ

**ఆదోని, జులై 18, ప్రభాతవార్త :**

అమరావతి నగర్ అభివృద్ధి దెయ్యం అని 35 వ వార్డు కౌన్సిలర్ లలితమ్మ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో గ్రీనరీ డెవలప్మెంట్ అసోసియేషన్ మరియు అమరావతి నగర్ హైస్కూల్, ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్ లలితమ్మ ఆధ్వర్యంలో వివిధ రకాల పండ్ల మొక్కలు మరియు వేపచెట్లను దాదాపు వంద మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఒక విద్యార్థి చదువుకుంటే ఆ కుటుంబం ఒక మొక్కను పెంచి పెద్ద చేస్తే ఆ మొక్క ఇచ్చే ఆక్సిజన్ వల్ల ప్రకృతి అంత బాగుపడుతుంది అని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి చెప్పిన మాటలను గుర్తు చేశారు. అంతేకాకుండ మొక్కలు నాటడం అనేది మొక్కుబడిగా కాకుండా నాటిన ప్రతి మొక్క బ్రతికేలా మనందరం బాధ్యత తీసుకోవాలని కాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదోని గ్రీనరీ క్లబ్ చైర్మన్ జియం లలితమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ వినీత మాట్లాడుతూ మా క్లబ్ సభ్యులందరూ కూడా ఇటువంటి కార్యక్రమాలు చేయడానికి ఎప్పుడు సంసిద్ధంగా ఉంటామని మొక్కలు నాటిన తర్వాత వాటిని పెంచే బాధ్యత కాలనీ ప్రజలతో పాటు మేము అవసరమైన సహాయ సహకారాలు మా గ్రీనరీ క్లబ్ తరుపున అందజేస్తామని, కనుక మనందరం ఆదోని పచ్చదనము కోసం చేయిచేయి కలిపి పనిచేద్దామని విద్యార్థిని, విధ్యార్థులకు కాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శివజ్యోతి, ప్రసన్నకుమారి, జి.బసవరాజు, జి.ఉమా కోటేశ్వరమ్మ, సచివాలయం అడ్మిన్ నాగబాబు వారి సిబ్బంది ఎలిమెంటరీ స్కూలు హెడ్మాస్టర్ రాముడు వారి సిబ్బంది తో పాటు బిజెపి సౌత్ జోన్ అధ్యక్షుడు మహబూబ్ భాషా, పరుశురాం, పూల రఘు, ఖాశీం సాహెబ్ మొదలైన నాయకులు సిబ్బంది పాల్గొన్నారు..

## తెలుగు గంగ ప్రధాన కాల్వ నుండి పంట కాల్వలకు నీరు విడుదల

**చాగలమర్రి, జూలై 18, ప్రభాతవార్త:**



తెలుగు గంగ ప్రధాన కాల్వ 28 బ్లాక్ నుండి పంట కాల్వలకు తెలుగు గంగ ప్రాజెక్టుచైర్మన్ సంజీవకుమార్‌రెడ్డి, బీసీ చైర్మన్ శజ్జారెడ్డి, ఈఈ జవహర్‌రెడ్డి, డిఈలు గురుమూర్తి, అనిల్ కుమార్‌రెడ్డిలు జలహారతిలిచ్చి నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పంట కాల్వల ద్వారా బాచిపల్లె, ఆలమూరు, మెట్టపల్లె, కృష్ణాపుర,ం తిప్పనపల్లె, చిన్న బోధనం, పెద్ద బోధనం, మద్దూరు గ్రామాలకు ఈ నీరు పంటలకు ఉపయోగపడుతుందన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు రైతులు పంటలు ఎక్కడా నష్టపోకుండా నీటిని విడుదల చేశామన్నారు. ఏఈలు మోహన్‌కృష్ణారెడ్డి, వినయ్‌కుమార్, టిడిపి నాయకులు రమణారెడ్డి, కృష్ణాపురం శివారెడ్డి, బాచిపల్లె హరినాథ్‌రెడ్డి, కృష్ణాపురం రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దబోధన, రాంపలి, చాగలమర్రి గ్రామాల్లో గ్రామసభలు



**చాగలమర్రి, జూలై 18, ప్రభాతవార్త:** మండలంలోని పెద్ద బోదనం, రాంపల్లి, చాగలమర్రి, గొడిగనూరు గ్రామ పంచాయితీల్లో సర్పంచ్‌లు తొలిశమ్మ, ముడియం శివమ్మ, సంజీవరాయుడు, కాటసాని లక్ష్మీరెడ్డి, ఎంపీటిసిలు పత్తి నారాయణ, నరసింహుడు అధ్యక్షతన ఎన్ఆర్‌జిఎస్ ద్వారా జాబ్‌కార్డులు కలిగి ఉన్న ప్రతి మనిషికి పనులు మంజూరు అయ్యాయని 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.1.90లక్షల నిధులు హెచ్చించినట్లు ఎస్ఆర్‌పి భాస్కర్, డిఆర్పీ భగవాన్‌లు తెలిపారు. పెద్దబోధనం గ్రామాల్లో 600 జాబ్‌కార్డులుండగా 370 మందికి పనికల్పించిందని 250మంది మాత్రమే పనులకు హాజరయ్యారన్నారు. ఎన్ఈజిఎస్ ద్వారా చేపట్టిన పనులు సామాజిక తనిఖీ బృందం అయా గ్రామాల్లో గ్రామ సభలునిర్వహించి శుక్రవారం తనిఖీ చేపట్టారు. గ్రామ సభల్లో సచివాలయాల వద్ద అయా గ్రామాల కార్యదర్శులు తారకేశ్వరీ, రాజేష్, రాజశేఖర్‌ల అధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా తనిఖీ నివేదికను డిఆర్పీ భగవాన్ చదివి వినిపించారు. 277 పనులుచేపట్టాగా ఆ పనులకు సంబందించి రూ.1.06 కోట్ల వేతనాలు రూ.42.27 మెటిరియల్‌కు మంజూరు చేసినట్లు తెలిపారు. పంచాయితీరాజ్‌కు సంబంధించి 9 పనులకు రూ.28 లక్షలు హెచ్చించగా వాటిలో 7 పనులు మాత్రమే గుర్తించడం జరిగిందన్నారు. మిగిలిన రెండు పనులకు సంబంధించి మొక్కలు మూడు సంవత్సరాల పాటు గుర్తింపు పొందారని అయితే పొలాల్లో ఎక్కడా మొక్కలు లేవని తనిఖీల్లో తేలిందన్నారు. పొంతనలేని వాదనల వల్ల గ్రామసభలు రసాబసాగా మారాయి. కొన్ని గ్రామాల్లో ఐడి కార్డులకు సంబంధించి పనులకు అసలు పనులు చేయలేదని గుర్తించడం జరిగిందన్నారు. అలాంటి వాటికి కూడ లక్షల రూపాయలు హెచ్చించారన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఓలు నిర్మల, కాశీం, టీసీ బాలనాయక్, డిఆర్పీ యువరాజ్, ఈసి వెంకటన్న, అయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఉపాధి హామి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు

– ఏపి ఆర్యవైశ్య యువజన సంఘం ప్రధానకార్యదర్శి ఏ.క్రిష్ణకిరణ్

**వెల్దుర్తి, జులై18, ప్రభాతవార్త :**



కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఏపి ఆర్యవైశ్య యువజన సంఘం ప్రధానకార్యదర్శి అత్తులూరి క్రిష్ణకిరణ్ అన్నారు. ఈ సందర్బంగా శుక్రవారం ఆయన ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి మాట్లాడుతూ అమరజీవి పొట్టిశ్రీరాములు మెమోరియల్ ట్రస్టుకు రాష్ట్ర రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల స్థలాన్ని సిఆర్‌డియేకు కూటమి ప్రభుత్వం ప్రకటించడంపై ఆర్యవైశ్యులు హార్షం వ్యక్తం చేశారన్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి మంత్రి నారాయణ చేతుల మీదుగా ట్రస్టు అధ్యక్షులు దుండి రాకేష్‌కు పత్రాలు అందజేశారన్నారు. కేటాయించిన భూమిలో 58 అడుగుల అమజీవి పొట్టిశ్రీరాములు విగ్రహంతో పాటు స్మృతివనం ఏర్పాటుచేస్తున్నట్లు ట్రస్టు కమిటీ సభ్యులు తెలిపారన్నారు. ఆంధ్రప్రదేశ కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఇచ్చిన వాగ్దానం మేరకు అమలు చేస్తుండడం సంతోషకర విషయమన్నారు. ఈ మహోత్తర కార్యక్రమానికి సహకరించిన ఏపి ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రులు నారాలోకేష్, టిజి.భరత్‌కు, ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్రకమిటీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఏపి ఆర్యవైశ్య యువజన సంఘం ప్రధానకార్యదర్శి ఏ.క్రిష్ణకిరణ్, ఆర్యవైశ్యసంఘం నాయకులు సముద్రాల శ్రీరాములు, ఓంగోలుసాయి, చంటి, సుధాకరయ్య, ఐడియ శివ, ప్రసాద్, ఆ సంఘం కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వేముల శేషు, జిల్లాకార్యదర్శి చాటకొండ కార్తీక్, మోచర్ల రాజేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## వెలుగోడు సర్పంచ్‌ను ఘనంగా సన్మానించిన ఎస్‌డీపీఐ

**వెలుగోడు, జూలై18, ప్రభాతవార్త :**



వెలుగోడు మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్‌ను శుక్రవారం ఎస్‌డీపీఐ నాయకులు ఘనంగా సన్మానించారు. ఎస్‌డీపీఐ నాయకులు హుసేన్, ఫజుల్లులాలు మాట్లాడుతూ వెలుగోడు పట్టణంలోని కెనరా బ్యాంక్ ఎదురుగా అరుగుల వద్ద ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. సర్పంచ్ జయపాల్ సంబందింత అధికారులతో సంప్రదించి శాశ్వత పరిష్కరం కింద కల్వర్టుతో పాటు ఉర్దూ అరబిక్ కళాశాల నుండి డ్రైనేజ్ ఏర్పాటు చేయడం వలన నిత్యం ద్విచక్రవాహనాల ప్రమాదాలు నివారించి, అలాగే రహదారి వెడల్పు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. అలాగే సచివాలయం 2 వద్ద ఖాళీగా ఉన్న గ్రామ పంచాయితీ స్థలంలో రూములను నిరి ్మంచి గ్రామపంచాయితీ అదాయాన్ని పెంచడం జరిగిందన్నారు. వెలుగోడు గ్రామపంచాయితీ ఎన్నో అభివృద్ధి పనులు చేయడంతో సర్పంచ్ వేల్పుల జయపాల్‌కు ఉత్తమ గ్రామపంచాయితీ అవార్డు రావడంతో ఉత్తమ సర్పంచి అవార్డును దక్కించడంతో జిల్లాలో వెలుగోడు గ్రామానికి గౌవరం తెచ్చిన సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో వెలుగోడు గ్రామ అభివృద్ధి కార్యక్రమంలో ఎస్‌డీపీఐ అన్ని విధాల సహాయ సహకాలు అందిస్తామన్నారు. బాషా, షాహిన్ ఖాన్, జాకీర్, ఇమ్రాన్ హుసెన్, హాఫిజ్ షఫి, పాల్గొన్నారు.

## పాఠశాలలో అన్ని వసతులు కలిగి ఉండాలి

: తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి

**హొళగుంద జులై, 18, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన హోళగుంద లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు కలిగి ఉండాలని తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చెన్నహ్యాట శేషగిరి అన్నారు ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణంలో సందర్శించిన తెలుగుయువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని శౌచాలయాలకు సంబంధించి శుక్రవారం నాడుసందర్శించడం జరిగింది ఆలూరు ప్రోగ్రామింగ్ కో ఆర్డినేటర్, ఆర్.టి.సి రీజినల్ చైర్మన్ శ్రీ పూల నాగరాజు మరియు కర్నూల్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బస్తిపాటు నాగరాజు ఆదేశాల మేరకు రాష్ట్రంలోనే అత్యధిక విద్యార్థుల సంఖ్యను కలిగిన హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం నాడు తెలుగుదేశం బృందంతో సందర్శించిన తెలుగుయువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల బాగోగులు, విద్యాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, శౌచాలయాలు తదితర విషయాలను క్షుణ్ణంగా పాఠశాల హెచ్.ఎం కబీర్ సాబ్ అడిగి తెలుసుకున్నారు తదనంతరం ఉన్నత పాఠశాలలోని మౌలిక వసతులు, శౌచాలయాలను పరిశీలించి విద్యార్థి, విద్యార్థినుల సౌకర్యార్థం శౌచాలయాల పరిశుభ్రత మరియు నీటి విషయమై చర్చించి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సూచించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు ఖాదర్ భాషా చిదానంద తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థి విరాళం

**గోనెగండ్ల, జూలై 18, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామంలోని ఉన్నత పాఠశాలకు పూర్వ విదా ్యర్థి కాశీం రూ.10 వేలతో బిరువా కొని తాను చదివిన పాఠశాలకు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలకు బీరువాను ఇవ్వడంతో పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ దూద్‌బాషా, పూర్వవిద్యార్థి రంగస్వామి, కాశీం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి చెందితే గ్రామం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతశిఖారాలకు చేరాలని వారు ఆకాంక్షించారు. పాఠశాలకు అన్ని వేళల తమ వంతు సహాకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సనీతాబేగ్, ఉపాధ్యాయులు రామలింగం, పురుషోత్తం, గంగాధర్, నరసప్ప, లత గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రాళ్ల చేను కాలనీలో విద్యుత్ స్తంభాలు వైర్లు కనెక్షన్లు ఇవ్వండి

**హొళగుంద జులై, 18, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన హోళగుంద లోని రాళ్ల చేను కాలనీ వాసులం 25 సంవత్సరాల నుంచి ఈ కాలనీలో నివాసం ఉంటున్నాము. కానీ మా కాలనీలో విద్యుత్ కనెక్షన్ కొరకు గత సంవత్సరం కితం విద్యుత్ స్తంభాలు పాతడం జరిగింది. కానీ ఇప్పటివరకు దానికి వైర్ కనెక్షన్ ఇవ్వడం లేదని కాలనీవాసులు విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ రాత్రి సమయంలో కొండ ప్రాంతం అయిన మా కాలనీలో విషపురుగులు (పాములు) తేళ్లు ఎక్కువగా ఉన్నాయి. కావున అలాగే గత 2 సంవత్సరాల 3 గుడిసెలు విద్యుత్ షాక్ వల్ల కాలిపోయాయన్నారు పాతిన విద్యుత్ స్తంభాలకు వైర్ కనెక్షన్ ఇవ్వాల్సిందిగా కాలనీవాసులు విద్యుత్ ఏఈ ఓబులమ్మ కోరారు. ఈ విషయంపై విద్యుత్ ఏ ఈ కి వివరణ కోరగా వారం పది రోజుల్లో వైర్లను వేసి విద్యుత్ కనెక్షన్ బిగిస్తామని వారు హామీ ఇచ్చారు. రాళ్ల చేను కాలనీవాసులు కొండా అమరేశ్ కర్ది లక్ష్మన్న మొట్టమారి సిద్ధలింగ పాల్గొన్నారు.

## ముచ్చటగా మూడవసారి మండలాన్ని వరించిన మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి

**రుద్రవరం, జూలై 18, ప్రభాతవార్త :**



రుద్రవరం మండలాన్నిముచ్చటగా మూడోసారి ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు చైర్మన్ వరించింది. మండల పరిధిలోని చిత్రేనిపల్లె గ్రామానికి చెందిన ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య సతీమణి, మైలేరి సురేఖను ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు చైర్మన్‌గా కూటమి ప్రభుత్వం గురువారం రాత్రి అధికారికంగా ప్రకటించింది. ఈసందర్భంగా శుక్రవారం ఆమెను కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు మార్కెట్‌యార్డు చైర్మన్‌గా ఎన్నికైనందుకు ఆమెను ప్రశంసించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తనపై ఎంతో నమ్మకం ఉంచి తనకు ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు పదవిని ఇవ్వడంపై కూటమి ప్రభుత్వానికి నేను, నా కుటుంబం ఎంతో రుణపడి ఉంటామని మనసారా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని ఆమె అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం నాపై పెంచుకున్ననమ్మకం వమ్ముచేయకుండా పార్టీలకతీతంగా రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తన వంతు కృషిచేస్తానని ఆమె అన్నారు.

## చంద్రబాబు తోనే గ్రామాల అభివృద్ధి !

**పెద్దకడబూరు, జూలై 18, ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు ఇంటింటికి కులాయిలకు పెద్ద ఎత్తున నిధులు ఇవ్వడం జరిగిందని టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి రాష్ట్ర అదికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మండల కన్వీనర్ బసలదొడ్డిఈరన్నలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలో నౌలేకల్ గ్రామంలో ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజల అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందించారు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ఇళ్ళ ముందు సిసి రోడ్లు డ్రైనేజీలు వేయాలని కొంతమంది ప్రజలు టిడిపి నాయకులను కోరారు. తల్లికి వందనం పథకం కింద తమ ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి డబ్బులు వచ్చాయని తెలిపారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించేందుకు సీఎం కృషి చేస్తున్నారని టిడిపి నాయకులు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బొగ్గుల ఏసేపు, పెద్దకడబూరు చిన్నతుంబలం, సొసైటీ చైర్మన్లు మీ సేవ ఆంజనేయులు కందనాతి, నరసప్ప, మల్లికార్జున, నవలేకల్, టిడిపి నాయకులు, డీలర్ నరసింహులు, మానప్ప, నాగేష్, అయ్యప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్స్ పై దాడి ఖండించిన ఐఎంఏ

**కర్నూల్ హాస్పటల్, జూలై 18, ప్రభాతవార్త :**




ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ నర్సింగ్ హోమ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ మరియు ఆల్ ఇండియా ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి నిన్నటి దినం చక్ర హాస్పిటల్ పై జరిగిన దాడిపై ఆంధ్ర ప్రదేశ్ ప్రవేట్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ స్పందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ డాక్టర్లను ప్రశ్నించడానికి అడగడానికి ఏ ఆధారం లేని అనిత మృతి కారణం పట్ల శ్రీ చక్ర ఆసుపత్రి పై వారి అనుచరులు చేసిన దాడి సహించమని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్ నర్సింగ్ అసోసియేషన్ డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఐఎంఏ భవనంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రామచంద్ర నాయుడు, డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, డాక్టర్ మాధవి శ్యామల, డాక్టర్ బాల మద్దయ్య, శ్రీ చక్ర ఆసుపత్రి ఎండి డాక్టర్ విజయకుమార్ రెడ్డి, ప్రవేట్ ఆసుపత్రుల అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. మృతి చెందిన మహిళకు శ్రీ చక్ర ఆసుపత్రిలో సరైన వైద్యం ఇచ్చి వారి బంధువుల కోరిక మేరకే ఇంటికి పంపడం జరిగింది. చికిత్స జరిగిన 36 గంటల తర్వాత బయట వైద్యం రాని వారితో ఇంజక్షన్లు వేయించుకోవడం మృతికి కారణం అని చెప్పారు. బంధువులు ఇవన్నీ గ్రహించకుండా వైద్యులపై తప్పు పట్టి సహనం అనేది కోల్పోయి విచక్షణ రహితంగా ఆసుపత్రిపై ధ్వంసం చేయడం నర్సింగ్ హోమ్ ప్రొటెక్షన్ యాక్ట్ చట్టం ప్రకారం చట్ట పరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నాయకులు చక్ర హాస్పిటల్ యాజమాన్యం ఎస్పీని కలవగా ఎస్పీ సానుకూలంగా స్పందించారు. ఆదేశాల మేరకు సానుకూలంగా స్పందించి పోరాటం చేసి న్యాయం జరిగేలా ప్రతి ఒక్క డాక్టర్ ప్రవేట్ యాజమాన్యం వారు ముందు వచ్చి ఇటువంటి విధ్వంసాలు డాక్టర్లపై ఆసుపత్రులో జరగకుండా కఠినంగా శిక్షలు విధించాలని కోరారు. న్యాయపరంగా విచారణ కమిటీ వేసి ఎస్పి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలియజేశారు.

## సామాజిక తనిఖీలో రూ.96.158లు రికవరీ

**పాములపాడు రూరల్, జూలై 18, ప్రభాతవార్త:**



పాములపాడు మండలంలోని 18 గ్రామ పంయితీల్లో 01-04-2024 నుండి 31-03-2025 వరకు జరిగిన పనుల్లో 19వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికకార్య క్రమం పాములపాడు ఎంపీడిఓ కార్యాలయం వద్ద నిర్వహించారు. డ్వామా పిడి కె.సూర్యనారాయణ, ఏపీడి అన్వరా బేగం తనిఖీల్లో పాల్గొన్నారు. ప్రజా వేదికలో మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీ డిఆర్పీలు చదివి వినిపించారు. మొత్తం రూ.96.158ల రికవరీకి పీడీ అదేశించారు. రూ.1204లను పెనాల్టీ కింద విధించారు. రికవరీ రూ.45.858 అధికారులు చేసినట్లు వెల్లడించారు. ఏపీవో అలివేలు మంగమ్మ, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ఏడాది పాలన దేశానికే ఆదర్శం

**తుగ్గలి, జూలై 18, ప్రభాతవార్త:**



ఏడాది రాష్ట్ర ప్రభుత్వ పాలన దేశానికే ఆదర్శమని టిడిపి కార్యనిర్వహాణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు అన్నారు.. శుక్రవారం మండల పరిదిలోని పగిడిరాయి గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్య క్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పర్లపల్లి సొసైటి అధ్యక్షుడు అప్పవేణు, మనోహార్ చౌదరి, కొత్తూరు చక్రపాణి, డీలర్ రంగస్వామి, సీనియర్ మేటీ రాము, డీలర్ సుంకన్న, కొత్తూరు శ్రీరాములు, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ ఓబులేష్, మిద్దెరవి, సంఘాల కృష్ణ, విద్దె వెంకటేష్, కంబగిరి పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# రాయలసీమ వాసులకు తాగుసాగునీరు టీడీపీతోనే సాధ్యం-ఎమ్మెల్యే బీవీ



**గోనెగండ్ల, జూలై, 18, ప్రభాతవార్త**

రాయలసీమ ప్రాంతా ప్రజలకు, రైతులకు తాగు, సాగునీటి పుష్కలంగా అందించాలంటే ఒక్క టీడీపీతో సాధ్యం అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వీరంపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటింకి తిరిగి టీడీపీ చేపట్టి పలు సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాయలసీమ లోని ఏ ప్రాజెక్టుకు కూడా నిధులు కేటాయించాలేదని ప్రస్తుతం సీఎం చంద్రబాబు ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తు వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామాలో సైతం తాగునీటి కోసం నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. ఎంవీఎస్ స్కీం కింద రూ. 19.5కోట్లుతో 14గ్రామాలకు తాగునీటి పథకంను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. చదువుకునే ప్రతి విద్యార్థికి తల్లికివందనం కింద రూ. 13వేలు అందించామని, ఆర్టీసీ ద్వార మహిళలకు ఉచిత బస్సు ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఎర్పడిన ఏడాది కాలంలో అభివృద్ధి పనులు ఏమి జరిగాయి. ఇంకా ఎమి జరుగుతాయో ప్రజలకు వివరించారు. ఏడాది కాలంలో గోనెగండ్లలోని మండలంలోని పలు గ్రామాలలో రూ. 4.65కోట్లతో సీసీరోడ్డు, డ్రైనేజి ఏర్పాటు చేశారని తెలిపారు. ఆర్డీఎస్ కెనాల్ ద్వార మన ప్రాంతంలో 40వేల ఎకరాలకు నీరు అందిస్తుందని క్యాబినెట్‌లో సీఎం ఆర్డీఎస్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారన్నారు. రాయలసీమ ప్రాంతంలోని అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండల కన్వీనర్ తిరుపతయ్యానాయుడు, మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లయ్య, ఐరన్‌బండ మాబాషా, రమణ, రాంపురం రఫీక్, వీరంపల్లి సంజీవయ్యస్వామి, ఐరన్‌బండ మాబాషా తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో తాగునీటి సమస్య కనిపించలేదా..

- ఉనికి కోసం రెడీమేడ్ కార్యక్రమాలు చేయడం ఎమ్మెల్యే విరుపాక్షికి తగదు
- కూటమి ప్రభుత్వంలో అన్నీ సమస్యలు పరిష్కారమవుతాయి
- టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతి





**ఆలూరు, జూలై18, ప్రభాతవార్త;**

ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో తాగునీటి సమస్య కనిపించడం లేదా అని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతిలు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిని ప్రశ్నించారు. ఈ మేరకు శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఆలూరు నియోజకవర్గంలో మంత్రిగా, జెడ్పీటీసీగా మీవాళ్లే ఉన్నారని అప్పుడు మీ ప్రభుత్వంలో తాగునీటి సమస్యను ఎందుకు పరిష్కరించలేదన్నారు. జగన్ మెప్పు కోసం మీడియాలో ఉనికి కోసం రెడీమేడ్ కార్యక్రమాలు చేయడం సరికాదన్నారు. ఆలూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్యపై బాధ్యత గల ఎమ్మెల్యే హోదాలో ఉన్న నీవు ఒక్కసారైనా అసెంబ్లీలో చర్చించావా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చి ఏ మొహం పెట్టుకుని నియోజకవర్గంలో తిరుగుతున్నావని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో వేదావతి, నగరడోణ ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారన్నారు. యువగళం పాదయాత్రలో ఆస్పరి మండలంలో తాగునీటి సమస్యపై స్థానిక నాయకులతో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చర్చించారన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. త్వరలోనే నీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వాన్ని, సీఎం చంద్రబాబును విమర్శించే అర్హత విరుపాక్షికి లేదన్నారు.

# నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరా..



**ఆదోని జులై 18 ప్రభాతవార్త :**

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతో ఆసరని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నారు శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు 37 మంది లబ్ధిదారులకు సుమారు 17 లక్షల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదోని ప్రజలకు అందించడం జరిగింది నిత్యం ఆదోనికి ఆదోని ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా ప్రైవేట్ హాస్పిటల్లో ఖర్చు అయిన డబ్బులను అన్ని బిల్లు తమకు సమర్పిస్తే వాటిని సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సీఎం సహాయ నిధి నుండి ఖర్చైనా మొత్తంలో కొంత డబ్బులు తిరిగి ఇప్పిచ్చేందుకు కృషి చేస్తామని నిరంతరం ఆదోని ప్రజల మీద ప్రేమతో పంపించిన ప్రతి ఒక్క అప్లికేషన్ వెంటనే చెక్కుల రూపంలో అందించేందుకు కృషి చేసినటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఆదోని ప్రజానికం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరూ కూడా చంద్రబాబు నాయుడు ఆశీస్సులు ఉండేలా ప్రార్థనలు చేయాలని ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు తెలిపారు మరియు ఆదోని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు , రాష్ట్ర కురువ కార్పరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప తెలిపారు. నాయకులు రామస్వామి, రంగన్న, రంగస్వామి నాయుడు, తిమ్మప్ప, లక్ష్మీ నారాయణ, వెంకటేష్, అంజి, అప్సర్ భాష, అల్తాఫ్, జాఫర్, అయ్యన్న, విరుపాక్షి, విజయ్, లక్ష్మన్న, కృష్ణారెడ్డి, ఈరన్న, రవి, బసన్న, మా భాష, జయరాజు, అన్వర్ భాష, వెంకటేష్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వెంకట్ చౌదరి పాల్గొన్నారు.

# జగన్ నిర్లక్ష్యంతోనే.. రిజర్వాయర్ మరమ్మత్తులు రూ.60 కోట్లకు చేరుకుంది



**నందికొట్కూరు, జూలై 18, ప్రభాతవార్త:**

గత అయిదేళ్ళు పాలించిన వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి నిర్లక్ష్యం కారణంగానే ఆరు కోట్లతో మరమ్మతులు అయ్యే జలకనూరు రిజర్వాయర్ నేడు రూ. 60 కోట్లకు చేరుకుందని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం స్థానిక మార్కెట్‌యార్డులో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూ. 3850 కోట్లతో హంద్రీనీవా వెడెల్పు పనులు చేపట్టి వంద రోజులలోనే పూర్తి చేసి జూలై నెలలోనే హంద్రీనీవాకు జలహారతి ఇచ్చి నీటిని వదిలిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. అలగనూరు రిజర్వాయర్ మరమ్మత్తులు చేపట్టక పోవడం మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయారని అలాగే రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సి.ఎం. అలగనూరు రిజర్వాయన్‌కు రూ. 60 కోట్లు మంజూరు చేయడం అలాగే మిడుతూరు ఎత్తిపోతల పథకం చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేయడానికి ఆదేశాలు ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను దశల వారిగా పూర్తి చేస్తున్నారని, గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన అస్తవ్యస్థ పాలన వలన రాష్ట్రం అన్ని రంగాలలో తీవ్రంగా నష్టపోయిందని, సమర్థత కలిగిన చంద్రబాబు నాయకత్వంలో తిరిగి రాష్ట్రం అభివృద్ధి దిశలో నడుస్తుందన్నారు. జలహారతి కార్యక్రమం విజయవంత కావడంతో ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్ జాకీర్‌హుస్సేన్, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, న్యాయవాది జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి బజారప్ప ఏమైనట్టు..?

**: ఇంటికి రావడం లేదు..**

**: హాస్టల్ డ్యూటీకు పోవడం లేదంటూ భార్య ఫిర్యాదు**



**ఎమ్మిగనూరు క్రైం , జులై 18 ప్రభాతవార్త :**

ఎమ్మిగనూరు పట్టణంలోని చాకలి వీధి కి చెందిన చాకలి బజారప్ప( 50) గత 8 రోజులుగా ఆచూకీ లభించడం లేదని చాకలి బజారప్ప భార్య చాకలి నాగమ్మ ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ చాకలి బజారప్ప దేవనకొండ మండలం తెర్నెకల్ గ్రామంలో గత 2 ఏళ్ళు నుండి ప్రభుత్వ బిసి హాస్టల్ లో కమాటి గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఎమ్మిగనూరు నుండి తెర్నకల్ కు ప్రతి రోజు బస్సు లో వెళ్ళి వచ్చేవాడు. 2025 జులై 10 వ తేదీన ఎప్పటిలాగే ఉదయం లేచి తెర్నకల్ బీసీ హాస్టల్ డ్యూటీ కు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడు. అదే రోజు ఉదయం 10 గంటలకు హాస్టల్ వార్డెన్ నాకు ఫోన్ చేసి నీ భర్త ఈ రోజు డ్యూటీ రాలేదు అని చెప్పాడు. డ్యూటీ కు వెళ్లేకుండా ఏమైన పని మీద వెళ్లేడెమో అనుకున్నాం. రాత్రి కూడా ఇంటి కి రాలేదు. మరసటి రోజు హాస్టల్ వార్డెన్ కు ఫోన్ చేసి నా భర్త డ్యూటీ కు వచ్చాడా అని అడిగాం . ఈ రోజు కూడా డ్యూటీ కు రాలేదు అని వార్డెన్ చెప్పాడు. దీంతో అదే రోజు నేను, నా కుమారుడు వీరేష్, మా బావ కుమారుడు రాజు తెర్నెకల్ బిసి హాస్టల్ కు వెళ్లి వార్డెన్ మాదప్ప తో పాటు అక్కడి సిబ్బంది ను కలిసి నా భర్త గురించి విచారించడం జరిగింది. బజారప్ప నిన్నటి నుండి డ్యూటీ కు రాలేదు ,మేం చూడలేదు అని చెప్పారు. దీంతో పరిసర గ్రామాలు తో పాటు ఆదోని మంత్రాలయం, కసాపురం ,ఎమ్మిగనూరు పట్టణంలో వెతికాం. నా భర్త ఆచూకీ తెలియలేదు. నా భర్త ఈ రోజు వరకు ఇంటికి రాలేదని వాపోయింది. కనపడకుండా పోయిన నా భర్త ఆచూకీ కనిపెట్టి నా భర్త ను ఆచూకీ ను తెలుపాలని కోరారు. నా భర్త ఎత్తు 4.8, చామన ఛాయ కలర్, బ్లూ కలర్ ప్యాంట్, ఎరుపు రంగు కలర్ షర్ట్ వేసుకుని వెళ్ళినట్లు తెలిపింది.

# రైతుల ప్రభుత్వం.. కూటమి ప్రభుత్వం

- మంత్రాలయం నియోజకవర్గానికి సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులకు రూ.3.22 కోట్లు మంజూరు
- టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి



**మంత్రాలయం, జూలై18, ప్రభాతవార్త;**

రైతుల ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలోని దుద్ది, సాతునూరు, మూలగలదొడ్డి, మాధవరం-1, మాధవరం-2, బసలదొడ్డి, చిలకలడోణ, శ్రీ గురురాఘవేంద్రస్వామి ఎత్తిపోతతల పథకం ప్రాజెక్టులో భాగంగా ఎత్తిపోతల పంపుహౌస్‌లకు, సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులకు దాదాపు రూ. 3.22 కోట్లు నిధులు మంజూరు చేయించారన్నారు. ఇందుకు సీఎం చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తుందని, రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని చెప్పారు. ఈ కార్యకమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్డియాలజీ విభాగంలో అరుదైన వైద్యం : హెచ్ ఓ డి



**కర్నూల్ హాస్పిటల్ జులై 17 ప్రభాతవార్త :**

ఈరోజుకర్నూల్ పెద్ద ఆసుపత్రి నందు కార్డియాలజీ విభాగంలో మహిళలకు అరుదైన వైద్యం అందించినట్లు విభాగాధిపతి డాక్టర్ ఆదిలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా సూపర్ స్పెషాలిటీ మూడవ అంతస్తు కార్డియాలజీ విభాగ సెమినార్ హాల్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. నంద్యాల జిల్లా మిడుతూరుకు చెందిన 45 సంవత్సరాలు చంద్రావతి అనే మహిళకు ఎడమ చేతి తిమ్మిరి నొప్పితో జులై నెల 11వ తారీకు కర్నూల్ పెద్ద ఆసుపత్రికి వైద్య నిమిత్తం ఆశ్రయించారు. ఓపిలో ఆశ్రయించగా వైద్యులు సమస్యను తెలుసుకుని కార్డియాతోరాశిక్ విభాగాన్ని సంప్రదించాలని రిఫర్ చేశారు. ఈ విభాగంలో డాక్టర్ ప్రభాకర్ రెడ్డి కావాల్సిన పరీక్షలు నిర్వహించి ఎడమ చేతి నరాలు బ్లాక్ అయ్యి తిమ్మిరి నొప్పి నరవ సైజు పెద్దది ఉన్నట్లు గ్రహించారు సర్జరీ అవసరం లేదని స్టంటు ద్వారా సమస్యని పరిష్కరించవచ్చు అని కార్డియాలజీ విభాగానికి రెఫర్ చేశారు. ఆ విభాగంలో మహిళకు ఉన్న సమస్య లక్షణాలను అనుసరించి పరీక్షించారు. సబ్ క్లేవియల్ ఎడమచేతి రక్తనాళా ధమని రక్తం గడ్డకట్టి మూసుకుపోవడంతో ఈ సమస్య ఉత్పన్నమైందన్నారు. ఈ జబ్బు పరిష్కారానికి సబ్ క్లేవియా దమనికి స్టంటు వేయాలని పేషంట్ చంద్రవతికి వివరించారు. ఈ చికిత్స ప్రైవేట్ హాస్పిటల్లో చేపిస్తే రెండున్నర లక్షల వరకు ఖర్చవుతుంది అన్నారు. ఆస్పత్రి సూపరింటెంట్ అనుమతితో కావలసిన వైద్య పరికరం విక్రయించి సబ్ లేవియా అంజియో ప్లాస్టి అమర్చినట్లు తెలిపారు ఈ వైద్య చికిత్సను ఆరోగ్యశ్రీ కింద ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా నిర్వహించినట్లు వారు తెలిపారు వైద్యం అమర్చడంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి డాక్టర్ ప్రశాంత్ డాక్టర్ రవి కిరణ్ డాక్టర్ లలిత డాక్టర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు నిధులు విడుదల చేసిన సీఎంకు కృతజ్ఞతలు

**: పాలకుర్తి తిక్కారెడ్డి జిల్లా ఇంచార్జ్**



**కర్నూల్ హాస్పటల్ జూలై 17 ప్రభాతవార్త :**

నిన్నటి దినం మల్యాలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు కర్నూలు జిల్లాలోని మంత్రాలయం నియోజకవర్గం పరిధిలో గురురాఘవేంద్ర ప్రాజెక్టు క్రింద ఉన్నటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు నిధులు మంజూరు చేయడం పట్ల తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ముఖ్యమంత్రి ధన్యవాదములు తెలియజేశారు. ఈ రోజు వారు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు విలేఖరులతో మాట్లాడుతూ గురు రాఘవేంద్ర ప్రాజెక్టు పరిధిలోని మూగలదొడ్డి లిఫ్ట్ ఇరిగేషన్, కోసిగి మండలం శాతనూరుకు 9 లక్షలు, సోగనూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, చిన్నకొత్తిలికి 19.95 లక్షలు, దుద్ది లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం శాతనూరుకు 19.90 లక్షలు, మాధవరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం రాంపురం కు 20 లక్షలు, బసలదొడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ మాధవరంకు 19.90 లక్షలు, చిలకలడోన లిఫ్ ఇరిగేషన్ సడికైరవాడికు 19.95 లక్షలు, పూలచింత లిఫ్ ఇరిగేషన్ సందవరం కు 19.95 లక్షలు. అలాగే బసలదొడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం స్టేజి 1 మాధవరంకు 6.15, బసలదొడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం స్టేజి 2 మాధవరంకు 6.15, చిలకలడోన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం స్టేజి 1, నడికైరవాడికి 6.15, చిలకలడోన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం స్టేజి 2, నడికైరవాడికి 6.15, మూగలదొడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం శాతనూరుకు 6.15, మాధవరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం స్టేజి 1 రాంపురంకు 6.15, మాధవరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం స్టేజీ 2 రాంపురంకు 6.15, దుద్ది లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సాతనూరుకు 6.15, సోగనూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం చిన్నకొత్తిలికి 6.15, సోగనూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం స్టేజి 2 కు 6.15, పులిచింత లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం స్టేజి1 గంగవరంకు 6.25, పులిచింత లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం స్టేజి 2 గంగ వరంకు 6.25 మొత్తం 74 లక్షల రూపాయలు మంజూరు చేయడమైనది.

# సమస్యల వలయంలో నందికొట్కూరు ఆర్టీసీ బస్టాండు

**- బస్టాండులోకి వెళ్ళేందుకు తీవ్ర ఇబ్బందులు**



**నందికొట్కూరు, జూలై 18, ప్రభాతవార్త:**

స్థానిక ఆర్టీసీ బస్టాండు సమస్యల వలయంలో కొట్టుకుమిట్టాడు తున్న అధికారులు స్పందించడం లేదని ప్రయాణికులు విమర్శిస్తున్నారు. బస్టాండులోకి వెళ్ళాలంటే దారి ద్విచక్ర వాహనాలు, పదుల సంఖ్యలో కుక్కలతో నిండిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అంధోళనకు గురి అవుతున్నారు. గతంలో ద్విచక్ర వాహనాలు ఏర్పాటుకు టెండర్ వేసుకున్న కాంట్రాక్టర్ నష్టం వస్తుందని మానుకోవడంతో వాహనాలు ఎక్కడ పడితే అక్కడ పెట్టి ఉద్యోగులు, వ్యాపారస్తులు తమ పనులపై వెళ్ళడంతో ప్రయాణికులు బస్టాండులోకి వెళ్ళాలంటే ఇటు వాహనాలు, అటు కుక్కలు, మరో వైపు ఆటోలు ఉండడంతో లోపలికి వెళ్ళలేక బయటనే రోడ్డుపైనే నిలబడి ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. బస్టాండులో గత కాలంగా క్యాంటిన్ లేక దూర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండులో పైకప్పులు ఎప్పుడు ఊడి పడుతాయోనని ప్రయాణికులు బస్టాండులో కూర్చోనేందుకు బయపడుతున్నారు. నిత్యం వందలాది మంది విద్యార్థులు కళాశాలలకు, ఉద్యోగస్తులు కర్నూలుకు వెళ్ళేందుకు వస్తుంటారు. దీంతో బస్టాండు నిత్యం కిటకిటలాడుతుంది. పైకప్పు పెచ్చులు ఎప్పుడు ఊడి పడిపోతాయోనని ఆంధోళన చెందుతున్నారు. డైల్ యువర్ డియం కార్యక్రమంలో చాల మంది ప్రయాణికులు బస్టాండు సమస్యలు తెలిపిన పట్టించుకునే వారు లేరనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన సంభంధిత ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండులో నెలకొన్న వాహనాల నిలుపుదల, క్యాంటీన్, బస్టాండు మరమ్మత్తుల సమస్యలు పరిష్కారించి ఆర్టీసీ అభివృద్ధికి పాటుపడాలని పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# రైతు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంగుల



**రుద్రవరం, జూలై 18, ప్రభాతవార్తః**

మండల పరిధిలోని ముత్తలూరు గ్రామంలో అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యచేసుకున్న రైతు కుటుంబాన్ని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి (నాని) శుక్రవారం పరామర్శించారు. ముత్తలూరు గ్రామానికి వైసీపీ నాయకుడు నంద్యాల రామకృష్ణారెడ్డి కుమారుడు నంద్యాల భాస్కర్‌రెడ్డి కౌలు రైతు ఈనెల 11న అప్పులబాధ తాళలేక పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడన్నారు. దీంతో ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి మృతిచెందిన రైతు కుటుంబ సభ్యులను పరామర్శించి వైసీపీ పార్టీ అన్నివిధాలుగా మీ కుటుంబానికి అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ ప్రసాద్‌రెడ్డి, వైసీపీ నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బద్రి నారాయణ, బద్రి ప్రతాప్, బాల నరసింహారెడ్డి, ఆదినారాయణ తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలి

**: డిడిసి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**

**నంద్యాల, జులై 18 ప్రభాతవార్త ప్రతినిధి:**

డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా వైద్యాధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా కలెక్టరేట్లోని తమ ఛాంబర్ నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ స్కీం కింద వైద్యాధికారులతో డిడిసి(జిల్లా డిసిప్లైనరీ కమిటీ) సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వైద్య అభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఐవిఆర్ ఎస్, మెడికల్ ఆడిట్ కేసులకు సంబంధించి రివ్యూ చేయడం జరిగింది. ఇందులో మొత్తం 12 కేసులకు సంబంధించి ఆసుపత్రుల ద్వారా అమోంట్ రోగులకు ఇప్పించడం జరిగింది. ఇకనుంచి ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుంచి ఎలాంటి డబ్బులు వసూలు చేయరాదని అన్ని వైద్య సేవలు ఉచితంగా ఇవ్వాలన్నారు. అలా చేయని యెడల పదింతల వరకు అపరాధ రుసు విధించడం తోపాటు ఆసుపత్రి లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇందులో ముఖ్యంగా కన్సల్టేషన్ చార్జీలు, ఇన్వెస్టిగేషన్ కు, ఎమర్జెన్సీ సేవలు పూర్తి ఉచితంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఓ.లలిత, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వై.రూపేంద్ర నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పేదరికాన్ని రూపుమాపేందుకే పి4

**: మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల, జులై 18 ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్రంలోని పేదరికాన్ని రూపు మాపడమే లక్ష్యంగా, స్వర్ణ ఆంధ్ర 2047 విజన్‌ప్లాన్‌లో భాగంగా ప్రభుత్వం పి4 విధానాన్ని రూపొందించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ షాది ఖానా నందు జరిగిన మార్గదర్శల అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారుఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఇప్పటికే బంగారు కుటుంబాలను ప్రాథమికంగా సర్వే ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి తుది జాబితాను త్వరలోనే తెలియజేస్తామన్నారు .. స్వర్ణాంధ్ర జీరో ప్రావర్టీ పి 4 (పబ్లిక్, ప్రైవేట్ , పీపుల్స్ , పార్ట్ నర్ షిప్) ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పునః పరిశీలన చేసి, మార్పులు చేర్పులతో తుది జాబితాను తయారు చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. మార్గదర్శుల సహాయ సహకారాలతో బంగారు కుటుంబాలను కూడా ఉన్నత స్థానానికి తీసుకుని రావడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగానే కాకుండా చదువు, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాల పరంగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శులు తోడ్పాటును అందిస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకుని వెళ్లి రూట్స్, యాప్ ద్వారా వివరాలను సేకరించి దిగ్విజయం చేయాలని మంత్రి ఫరూక్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసు , పిఫోర్ సభ్యులు చాబోలు ఇలియాస్, పబ్బతి వేణు, నంద్యాల, గోస్పాడు ఎంపీడీవోలు, నంద్యాల ఎమ్మార్వో, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

- చిన్నారి ఆపరేషన్‌కు రూ.8 లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వం
- రాఘవేంద్రరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కుటుంబం

**మంత్రాలయం, జూలై18, ప్రభాతవార్త;**

ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలోని చెట్నహళ్లి గ్రామానికి చెందిన తర్నాద్, ఐశ్వర్యల మూడు సంవత్సరాల బాబు సూర్య ఆదిత్యకు లివర్ ఆపరేషన్‌కు ప్రభుత్వానికి విన్నవించగా, సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 8 లక్షలు మంజూరు చేసింది. ఈ చెక్కును మాధవరం టీడీపీ కార్యాలయంలో రాఘవేంద్రరెడ్డి అందజేశారు. సమస్య తెలిపిన వెంటనే ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేయించిన రాఘవేంద్రరెడ్డికి బాధితులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, చెట్నహళ్లి నాయకులు చేపల నగేష్, మల్లేష్, వెంకటరాముడు, గురు తదితరులు పాల్గొన్నారు.

